5R
39281
కథా నిలయం
శ్రీకాకుళం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఫిబ్రవరి 8, 2009

సంతాన లక్ష్ములు

హ్యాపీబర్త్‌డే

(2009 ఫిబ్రవరి-8 నుంచి 2009 ఫిబ్రవరి-14 వరకు)

సిహెచ్. మౌనిక
ఫిబ్రవరి
రేణుక-నాగరాజు
శ్రీనివాసనగర్-సికింద్రాబాద్

హరితశ్రీ
3సం॥,ఫిబ్రవరి-11
ఎ.ఇ.రాణి-నాగేశ్వరరావు
కృష్ణలంక-విజయవాడ

ఎం. అరవింద్‌కుమార్
3సం॥,ఫిబ్రవరి-2006
అనిత-యాదగిరి
ఖానాపూర్-రంగారెడ్డి

బన్ని
2సం॥,ఫిబ్రవరి-14
మాధవి-శ్రీను
బస్వాపురం-నల్లగొండ



హర్షవర్ధన్
1సం॥,ఫిబ్రవరి-8
భాగ్యలక్ష్మి-సురేష్
రావిరాల-రంగారెడ్డి

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీబర్త్‌డే, ప్రజాశక్తి
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్,
హైదరాబాద్.

కథా నిలయం
శ్రీకాకుళం

మనలో మాట

స్వరాలూ సర్వేలూ

అడవికోడిని పట్టాలంటే దానికో వ్యూహం ఉంది.

తొలుత మీట ఒడ్డాలి. దాని పరిసరాల్లోనూ, కిందా మేత జల్లాలి. మేతకు ఆశపడి వచ్చిన కోడి మీటలో చిక్కేలా ఒడుపుగా కొక్కెం మెలి పెట్టాలి. ఆనక వేటగాడు ఏ చెట్టు చాటునో దాక్కొని- మరో కోడిలా కూత పెట్టాలి. అది నిజం కోడికూతేననుకొని అడవికోడి ఆ పక్కకొస్తే- అంతే సంగతులు!

ఇలాంటి వేటలు అడవిలోనే కాదు, జనంలోనూ సాగుతాయి.

కొంతమంది రాజకీయ వేటగాళ్లు జనం అడవికోడి లాంటివాళ్లు అనుకుంటారు. ఎన్నికలు దగ్గరపడ్డ వేళ దీనికి కావల్సినన్ని రుజువులు దొరుకుతాయి. మీట - మేత - కూత సూత్రం ఎప్పటి నుంచో అమలవుతున్నదే! కాకపోతే రాన్రాను నాజూకైన రూపం సంతరించుకుంది. ఎన్నికల వేట మొదలవగానే పథకాల మేత ప్రారంభమవుతుంది. ఓటర్లు నడిచే బాటనిండా ఆకర్షక ఎరలు పరచుకుంటాయి. ఆకట్టుకునే గొంతుతో ఆత్మీయ పలకరింపులు చుట్టుముడతాయి. తడబడి పరవశిస్తే- అంతే సంగతి!

వేటగాళ్ల బల ప్రదర్శన ఇంకొక ప్రహసనం. ఎవరికివాళ్లు నేనే నెంబరు వన్ అని చెప్పకోవడానికి నానా తంటాలు పడతారు. ఇలాంటప్పడే సొంత సర్వేలూ స్వోత్కర్ష స్వరాలూ పుడతాయి. అయినవాళ్లు ఆనందపడడానికి, కానివాళ్లు కంగారు పడడానికి ఇవి పనికొస్తాయని భావిస్తారు. ఎవరి లెక్కలు వాళ్లు వేసుకోవడానికి ఏ అడ్డూ ఉండదు. కానీ, ఆ లెక్క ప్రకారమే 'వేట' సాగాలంటే- కుదరొచ్చు, కుదరకపోవొచ్చు. ఎవరికి వాళ్లు ఫైనల్స్‌కి వెళ్లిన క్రికెట్టు జట్టులా ఊహించుకోవొచ్చు. కానీ, బంతి తమ లెక్కకనుగుణంగా పరిగెత్తాలంటే- సాధ్యమవ్వొచ్చు, కాకపోవొచ్చు.

నిజానికి ఇది అడవీ కాదు, ఓటరు కోడీ కాదు; వేటగాళ్లు ఎన్ని ఎత్తులు వేసినా- ఇక్కడ మీట ఓటరు చేతిలో ఉంటుంది. అనుకూలంగా నొక్కి నెత్తినెత్తుకోవాలో, ప్రతికూలంగా నొక్కి విసిరికొట్టాలో అతడు నిర్ణయించుకోవొచ్చు. బంతి ఓటరు కోర్టులో ఉంది. కావలించి ముద్దివ్వాలో, లాగిపెట్టి తన్నెయ్యాలో... అతడిష్టం!

ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి!

✠

ఈ సంచికలో...

టపా	...	2
క్రైమ్ కథ	...	3
కవిత్వమ్	...	4
చూద్దామా	...	6
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
జోక్స్	...	17
మనసా తెలుసా	...	18
న్యాయసలహాలు	...	19
కథ	...	22
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

రుచి ... 5

మరమరాల మసాలా

మంచి పుస్తకం ...10

అమర గాయకుని అద్భుత గీతావళి

పేజీ ... 10

నవ్వుల నగేష్ ఇకలేడు



బాల వికాసం ... 20

పరీక్షల కాలమ్ సక్సెస్ సూత్రాలు



న్యాయ సలహాల తీరు బావుంది

25-1-09 విజ్ఞాన వీచికలో 'శాస్త్రీయ హెచ్చరికల్ని ఆలకించాలి' అంటూ "పొగ" ఆరోగ్యానికి హాని అన్న శాస్త్రీయ వాదన ఆ పరిశ్రమను దాదాపు మూతపడేలా చేసింది. వెంటనే ఆ దేశపు సిగరెట్ పారిశ్రామికులు పొగాకు రైతుల వెనుక దాగి రైతులను ముందుకు తోశారు. కానీ, శాస్త్రీయ ఫలితాలను, వాటి హెచ్చరికలను పట్టుకుని వెళితే లక్షలాది పొగాకు రైతులు వీధిన పడ్డారు. "పర్యావరణం మనకు సంబంధించినది కాదు. తగ్గుతున్న ఇంధన విలువలు మనవి కావు" అనుకునే వారికి విజ్ఞానశాస్త్రం విడమర్చే విషయంలో పెద్దగా ఏమీలేదు. కాకపోతే అదే శాస్త్రీయ సలహాతో ప్రకృతికి హాని తగ్గించి మేలు చేద్దాం అన్న ఆలోచనలతో ముందుకు సాగాలంటూ స్నేహ ముచ్చటగా తెలియజేసిన తీరు బాగుంది. అట్టమీది కథలో గాంధీ నడచిన పుణ్యభూమి, ఒకప్పటి సేగావ్ ఇప్పుడు సేవాగ్రమ్‌గా మారిందని తెలుసుకున్నాం. సేవాగ్రమ్‌ను ఫోటోలతో సహ చూపించినందుకు ధన్యవాదాలు. ఆరోగ్యంలో గర్భిణులు నడుంనొప్పి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రావడానికి గల కారణాలు, ఆపరేషన్ ఎప్పుడు అవసరం అన్న విషయాలు వివరంగా తెలియజేసిన డా॥బి.ఎన్.వి. రాజుగారికి నమస్సులు. అదేవిధంగా జివిఎల్. నరసింహారావుగారు న్యాయపరమైన సలహాలు అందిస్తున్న తీరు బావుంది. తెలిసీ తెలియని వయస్సులో చేసే పనుల వల్ల అపోహపడే యువతకు మనసా తెలుసాలో హిప్నో కమలాకర్ గారు తెలియజేస్తున్న సూచనలు సూపర్‌గా ఉన్నాయి.

కర్రా వరప్రసాద్,
యలమర్రు, కంద్రిక.

పుణ్యభూమి

సేగావ్ సేవాగ్రామ్ గా మారి మహాత్మా గాంధీ వలన పునీతమైంది. వినోబా భావే ఆశ్రమం నిరాడంబరతకు నిదర్శనం. అల్లం పకోడి, పెసరపప్పు పచ్చడి సూపర్‌గా ఉన్నాయి. ద్వాపర యుగంలో ఢిల్లీ, ఆనాటి పురాతన చిహ్నాలు లేకున్నా ఆలయ్ దర్వాజా, కుతుబ్‌మినార్, లోహస్తంభం గత స్మృతులను కదిలించాయి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

మరిన్ని జోక్స్

'గాంధీ నడిచిన పుణ్యభూమి' కవర్ స్టోరీ ఆద్యంతం ఆకట్టుకుంది. 'రాజధానిలో రాచరికపు గురుతులు' మనసులో చెరగని ముద్ర వేశాయి. గ్రహణానికి సంబంధించి రాసిన 'మనలో మాట' బావుంది. జోకుల సంఖ్య పెంచితే బావుంటుంది.

బి. రాజేశ్వర్, పొన్కల్.

నిజంగానే 'భలే'గున్నాయి

జనవరి 25 ఆదివారం అనుబంధంలో అట్టమీది కథగా మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ ఆశ్రమం గురించి ఇవ్వడం బావుంది. ఆయన మన దేశంకోసం ఉప్పు సత్యాగ్రహం చేసి జైల్లో జీవిత పోరాటం సాగించారు. 1929 ఏప్రిల్ 30న విజయనగరంలో అడుగు పెట్టి పాదయాత్రలు చేసి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. మరోసారి 1933 డిసెంబర్ 28న హరిజన యాత్ర ఉప్పు సత్యాగ్రహంతో సందర్శించారు. స్వాతంత్ర్యోద్యమ కాలం మొత్తంమీద గాంధీజీ విజయనగరం జిల్లాకు నాలుగుసార్లు వచ్చారు. కులమత దురహంకారాలను వీడాలని అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించుకోవాలని, ఈ దేశం ఏ ఒక్కరి సొత్తు కాదు, భారతీయులందరిదని చెప్పారు. కొండకోనల్లో మగ్గిపోతున్న ఆదిమవాసుల్ని కూడా గుర్తించి అహింసా పద్ధతిని వీడరాదని గాంధీజీ ప్రజానీకానికి ఇచ్చిన సందేశం నాడు దేశం కోసమైతే, నేడు భూమి కోసం పోరాటం జరుగుతోంది. గాంధీజీ కోరిన ఆకలిలేని రాజ్యం కోసం చేసిన త్యాగాలు, పాదయాత్రలు గాంధీజీ నడిచిన పుణ్యభూమిగా అట్టమీది కథలో డా॥జె.పి.వైద్య చాలా చక్కగా వివరించారు. వారికి మా ధన్యవాదాలు. చూద్దామాలో 'రాజధానిలో రాచరికపు గుర్తులు' చాలా బాగుంది. చివరిపేజీలో 'భలేభలే' అని అనేక జంతువులతో హాయిగా సరదాగా ఆడుకుంటున్న అల్లరి బుడతలతో ఇచ్చిన కామెంట్ చాలా బావుంది. బాలనేస్తాలులో పేపరుతో ఇల్లు తయారు చేస్తూ పిల్లలు ఖుషీఖుషీగా ఎంతో ఆనందంగా గడిపారు. ఇలాంటివి మరెన్నో మా అల్లరి పిడుగులకు అందించాలని కోరుకుంటున్నాం.

అనుపోజు సంతోషినాగరాజు,
విజయనగరం.

'పాఠం' బాగుంది

అట్టమీది కథ 'గాంధీ నడచిన పుణ్యభూమి'లో చాలా మంచి విషయాలు తెలిపారు. అందుకు రచయితకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన గాంధీజీ వాడిన వస్తువులు, భగవద్గీత, బైబుల్, ఖురాన్ ఇంకా అనేక వస్తువులను మ్యూజియంలో పొందుపరిచారని తెలుసుకున్నాం. ఈవారం వై.సుధగారు మంచికథను (మేడమ్ ప్రసూనాంబ) అందించారు. ఆరోగ్యం ద్వారా మహిళలు గర్భిణులుగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సవివరంగా తెలియజేశారు. అంతేకాకుండా కవిత్వాలు చాలా బాగుంటున్నాయి. అలాగే పంది పిల్లలకు నక్కకు మధ్య జరిగిన



సంఘటనలను బాలలకథ 'పాఠం'లో చాలా చక్కగా ఇచ్చారు. పందిపిల్ల తెలివిగా పొగపెట్టి నక్కను హతమార్చటం అద్భుతంగా ఉంది. ఇంత చక్కని విషయాలు తెలియజేసినందుకు స్నేహకి అభినందనలు.

లక్ష్మీనరసింహ,
విజయనగరం.

పెసరపప్పు పచ్చడి అదిరె

వార్ధా జిల్లా సమీపంలో గాంధీజీ నివసించిన సేవాగ్రామ్ గురించిన ఆసక్తికరమైన విషయాలను అట్టమీది కథ ద్వారా తెలుసుకున్నాం. సమీపంలో లభించే మట్టి, వెదురు, పెంకులు మొదలైన సామాగ్రితో అతి తక్కువ ఖర్చుతో నిర్మింపజేసిన ఆ కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉండడం సంతోషదాయకం. జాతిపిత గాంధీజీ వడికిన చరఖా, ఆయన ఉపయోగించిన కళ్లజోడు, చేతికర్ర వంటి అమూల్యమైన వస్తువులున్న ఈ సేవాగ్రామ్‌ను ప్రతి ఒక్కరూ తప్పక దర్శించాలి. ఢిల్లీలోని కుతుబ్‌మినార్, ఫిరోజ్‌షాకోట మొదలగు చారిత్రక ప్రదేశాలను, ప్రముఖ కట్టడాలను చూద్దామా శీర్షిక ద్వారా తెలుసుకున్నాం. గర్భిణుల్లో వచ్చే నడుంనొప్పి గురించి చాలా విషయాలను తెలియజేశారు. రుచికరమైన పెసరపప్పు పచ్చడి, అల్లం పకోడీల తయారీ విధానాన్ని అందించినందుకు ధన్యవాదాలు. రుచి అదిరింది.

నల్లమోతు సుజాత, నూజివీడు.

క్రైమ్ కథ

నిలువెత్తు గాయం

నాకు చావు భయంలేదు. శత్రువుపట్ల ఎలాంటి అప్రమత్తతో ఉండాలో నాకు తెలుసు. ఏది జరగాలనిఉంటే అదే జరిగిపోతుంది" వేదాంతం మాట్లాడి సెంట్రల్ జైలునుంచి బయటికి వచ్చాడు.

యర్నాగుల సుధాకరరావు

విడుదలకు సిద్ధంగాఉన్న ఖైదీ జగ్గడు జైలర్ ఎదుట నిలబడ్డాడు. "ఇక్కడ రెండేళ్లు ఎలాంటి రిమార్కు లేకుండానే గడిపావు. నీలో మంచి మనిషికి ఉండాల్సిన జాలి ఉంది. తోటివారికోసం ఏదో చేద్దామని తపన ఉంది. ఎలా ఒకడి తలను పుచ్చకాయ పగిలేలా బద్దలుచేసి వాడిచావుకు కారకుడవయ్యావు. ఏదో తెలియని ఆవేశం నీలోఉంది. దాన్ని అదుపు చేసుకో! నీవు బైండింగ్‌వర్కు నేర్చుకున్నావు. ఇక ఆపని నీకు తిండి పెడుతుంది" జగ్గడు ఆమాటలు వింటూనే తనకు రావాల్సిన డబ్బు లెక్కించి ఇవ్వగా తీసుకున్నాడు.

"నేను చెబుతున్నా నీవు బదులీయలేదు.నామాటలు నీకు ఇష్టంగాలేవా నిన్ను నేను విమర్శించలేదే."

"నేను మరోసారి త్వరగానే ఇక్కడికి వచ్చేస్తాను. నాలో ఆవేశం అలానే ఉంది. ఏమాత్రం అదుపు చేసుకోకుండా నాలో నిపురుగప్పిన నిప్పులా పెంచి పోషించాను" చెప్పి వెనుదిరిగాడు.

జైలర్ ఆపి"నీకు జరిగిన అన్యాయానికి నీపగ తీరిపోయిందికదా! ఇంకా దాన్ని పెంచుకోవాలని చూస్తున్నావా? ఒకసారి శిక్ష అనుభవించిన నీవు మరి ఇక్కడికి రాకుండా ఉండాలి. లేకుంటే ఈజైళ్లు అనవసరం. నేరాలను చేయకండని చెప్పడానికి జైళ్లు ఒక వేదికలాంటివి. మరి నీవు మళ్లీ వస్తానంటున్నావు?"

"సార్, మీరు చెప్పారే నాపగ తీరిపోయింది మరెందుకు పెంచుకుంటావని. అసలు నాకెవరిపైనా పగ, ప్రతీకారాలు లేవు. నేను ఒంటరిని. అందరిని దశలవారీగా కోల్పోయి ఒక్కడినే బ్రతుకుతున్నాను. మాపక్కింటి అమ్మాయికి ఆమె తల్లి పెళ్లి చేసి పంపింది. అల్లుడు రాజేంద్ర కట్నంకోసం ఆపిల్లకు ఒళ్లంతా వాతలు పెట్టి పుట్టింటికి పంపాడు. అప్పుడు ఏంచేయాలో తెలియక పిల్ల తల్లి కోరినంత ఇవ్వకపోయినా కొంతభూమి అమ్మి ఇచ్చి అల్లుడు కాళ్లావేళ్లా పడి బతిమాలుకుంది. కానీ, మరుసటిరోజే కిరోసిన్ చావుకు గురయ్యింది పిల్ల. ఆదుర్వార్త విన్న తల్లి గుండాగి చచ్చిపోయింది. మాగ్రామస్థులంతా చాలా బాధపడ్డారు. ఆఇల్లు ఏ దిక్కులేకుండా బోసిపోయింది. పదిరోజులయ్యాక పిల్లదాని అత్తవారు వచ్చి హక్కులు మావేనని ఇంటిలో వస్తువులను తరలించారు. ఉన్న పశువులను తోలుకుపోయారు. ఇల్లు అమ్ముకున్నారు. ఇకభూమి అమ్ముకోవడానికి కొలతలతో దిగారు. ఇక్కడివరకు ఎవరూ నిలదీయలేదు. ఏమీ అనలేదు. గ్రామంలో ఎవరూ అడ్డుకోకపోవడంతో పెట్రేగిపోయి కొలతలు అలా ఇలా చూపి నాపొలంలో సగానికిపైగా కొలుచుకున్నారు. నేను ఈవిషయం రచ్చబండ వద్ద చెప్పాను". జగ్గడు చెబుతుంటే జైలర్ ఆసక్తిగా వినసాగాడు.

"ఇంకా ఏమి జరిగిందో చెబుతాను వినండిసార్, మాగ్రామపెద్దలు రాజేంద్రను పిలిస్తే పదిమంది గూండాలతో వచ్చి ఏం తీర్పు చెబుతావు నీవు? నాకు తీర్పు చెప్పే దమ్మున్నవాడవా అని మాగ్రామపెద్దను ఎగతాళి చేశాడు. ఏం మాటలయ్యా గొడవలెందుకు? నీకారణంగా పిల్ల, ఆమె తల్లి చచ్చి పోయినా మేమేం పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. సరేలే పోయిన వాళ్లు రారు అని ఊరుకున్నాం. ఇకవారి ఆస్తులను తీసుకుపోతున్నా పట్టించు కోలేదు. ఇప్పుడు పొలాలు కొలతలకు దిగారు. మిలట్రీ జగ్గడికి తాతల నాటి నుంచి వచ్చేపొలం అది.దాన్ని సగానికిపైగా కొలిచేశావు."

రాజేంద్రకోపంతో ఊగిపోతూ "నాఅత్త వారితో ఈజగ్గడు 'చాలాదగ్గరగా' ఉండేవాడు. అందుకే నోటిమాటగా ఇచ్చేశారు. కాగితాల్లో రాయలేదు. నువ్వు తాతలునాటి పొలం అంటున్నావు?" అని రచ్చబండ వద్ద పెద్దగొంతుతో గ్రామపెద్ద ముందు నోరువిప్పాడు.

గ్రామం ఒక్కసారి నివ్వెరపోయింది. అక్కడ గుమిగూడిన ఆడాళ్లు చెవులు మూసుకున్నారు. 'రామ రామ తల్లీకూతుళ్లను అనుకోవడానికి లేదు. వాళ్లు పుట్టిపెరిగింది ఇక్కడే. మాకు తెలియదా?వాళ్లు నిప్పుముటలు' అని నోళ్లు నొక్కుకున్నారు. అంతవరకు చేతులు కట్టుకుని ఉన్న జగ్గడు పట్టరాని కోపంతో "ఏరా నీకు ఎలా కన్పిస్తున్నాం. మాగ్రామవాసుల్ని చంపినందుకు మానసికంగా చాలా బాధపడ్డాం. వాళ్లేపోయాక ఆఆస్తులు ఏమయిపోతే మనకెందుకు అని నువ్వు తీసుకుపోతున్నా చూస్తూ భరించాం. నీహింసకు భార్యను, అత్తను బలిచేశావు. నీమీద పోలీసు ఫిర్యాదులేదు.రుచిమరిగిన పులిలా ఇప్పుడు ఆ పంజాను మాపైకి విసురుతున్నావు. ఇక నీవు బ్రతకకూడదు" పక్కనే ఉన్నవాడిచేతిలో కర్రతీసుకుని రాజేంద్ర తలమీద ఒక్కటివేశాను. అంతే వాడు తెచ్చుకున్న గూండాలు దశదిశలు పారిపోయారు. వాడు నేల మీద పడి పోయాడు. రెండుగంటలపాటు రక్తంతో తడిసిపోయి రచ్చబండ వద్దపడిపోయి ఉన్నాడు.ఎవరూ సాక్ష్యం చెప్పకూడదని మాగ్రామస్థులంతా ఒక నిర్ణయానికి వచ్చారు. పారిపోయిన గూండాలు వేగు అందివ్వడంతో వాడి తండ్రి పోలీసులతో వచ్చాడు. రాజేంద్రను ఆసుపత్రిలో చేర్చారు. వాడు రెండు రోజులతర్వాత కన్నుమూశాడు.వాడు చచ్చినందుకు చుట్టుపక్కల నాలుగైదు గ్రామాలు పండుగ చేసుకున్నాయి. కేసు నామీద మోపబడింది. కోర్టులో కేసు నిలవలేదు. సాక్ష్యాలు లేకపోయినా నాకు రెండేళ్ల శిక్ష పడింది. నేను విడుదలై ఊళ్లోకి వెళ్లకుండానే హతమార్చాలని వేట కుక్కలా తిరుగుతున్నాడంట రాజేంద్ర తండ్రి గురవయ్య". జైలర్ అయోమయంగా చూశాడు.

"సార్ మీరు నా విడుదల తేది కూడా చెప్పారట"

"ఇలా అనుకోలేదు. ఈ కథంతా మాకు తెలియదు. ఏదో నువ్వు కొట్టిన దెబ్బకు ఒక యువకుడు చచ్చాడని మాత్రమే తెలుసు. నువ్వు కోరుకుంటే నాజీప్‌లో నీకు ఏరైలు కావలిస్తే ఆరైలు ఎక్కిస్తాను. ఎక్కడికైనా వెళ్లిపో! పగలు ప్రతీకారాలకు దూరంగా వెళ్లిపో!"

"వద్దు సార్! మిలట్రీలో జవానుగా బార్డర్సులో ప్రాణం రోడ్డుమీదపెట్టి జీవించేవాడిని. నాకు చావు భయంలేదు. శత్రువుపట్ల ఎలాంటి అప్రమత్తతతో ఉండాలో నాకు తెలుసు. ఏది జరగాలనిఉంటే అదే జరిగిపోతుంది" వేదాంతం మాట్లాడి సెంట్రల్ జైలునుంచి బయటికి వచ్చాడు. జైలు నుంచిరోడ్డుమీదకు వచ్చాడు. అక్కడే ఉన్న ఆటో ఎక్కి బస్టాండుకు బయల్దేరాడు. అప్పుడు ఆటోను ఒక సుమో వెంటాడసాగింది. నిర్మానుష్యంగా ఉన్నరోడ్డుమీద ఆటోను ఆపించి దిగాడు జగ్గడు. ఆవెనుకనే సుమో ఆగింది. అందులోంచి కత్తులతో ముగ్గురు గూండాలు దిగారు. వారితోబాటు రాజేంద్ర తండ్రి గురవయ్య కూడా దిగాడు. జగ్గడు వంగి, వేసుకున్న ప్యాంటుకుడివైపు ఎత్తి రబ్బరు బ్యాండుతో కాళ్లకు కట్టుకున్న బైండింగ్ కత్తి తీశాడు. అంతే మీదకు వచ్చి పడిపోతున్న ముగ్గురిమీద కత్తిని తిప్పాడు. వాళ్లు ఒళ్లు చీరుకుపోయి కత్తులు వదిలేసి విలవిలలాడిపోసాగారు. ఆమరుక్షణం గురవయ్య మీదకు లంఘించి సర్రున దించాడు.అంతే కుప్పకూలాడు పగతో రగిలిపోయే ముసలి పులి గురవయ్య. ఇదంతా లిప్తపాటులో జరిగిపోయింది. ఆవైపునుంచి పోతున్న పోలీసు వ్యాన్ సడన్‌బ్రేకుతో ఆగింది. రక్తసిక్తమైన ముగ్గురు గూండాలతోపాటు జగ్గడిని అదుపులోకి తీసుకున్నారు. గురవయ్యను తడిమి చూసి చచ్చాడని నిర్ధారించారు. ఆమరుసటిరోజు అదే సెంట్రల్‌జైల్లో వారిని అప్పగించారు. "జైలర్‌సాబ్ ఇక మీరన్నట్టుగానే నా ఆవేశం నా అదుపులో ఉంటుంది. ఇక దాంతో నాకు పనిలేదు" నవ్వుతూ సింగిల్ సెల్‌లోకి వెళ్లిపోయాడు.

కవిత్వమ్

కన్నీటి ఎజెండా!

- సరికొండ నరసింహరాజు

జెండా కన్నీరు కారుస్తోంది
జెండా గజగజ వణుకుతోంది
పగలు రాత్రి-
ఎండకు ఎండి - వానకు తడిసి
రాలిన పండుటాకులా
ఎర్రకోటపై పిచ్చి మొక్కలా
ఆకాశం విసిరిన తోక చుక్కలా
అనాథతల్లి ఆర్తనాదంలా
చిల్లులుపడ్డ ఓజోన్‌పొరలా
కంచెకు చిక్కుకున్న గాలిపటంలా
కరెంటు తీగలకు వేలాడే గబ్బిలంలా...
అనాథప్రేతంలా...!
ఎలాగైనా కావచ్చు...!!

అన్నార్తుని ఆకలి కేకల్లా...
పదునుకత్తె అశృగీతంలా
కాలుకింద తోలుచెప్పులా
అడవిపై వెన్నెల 'కఫన్'లా
అగ్నిపూలు పంచే రక్తకాసారంలా...
మానవ బాంబు సీమలా
ఆకురాలు కాలంలా
పూరిగుడిసె చూరు నీటిలా
ఎలాగైనా కావచ్చు!

ఆసేతు హిమాచలం చేతితో
తలతెగిన తెల్ల పావురానికి
సాక్షీభూతంగా....
జెండా... కర్రకు సిలువేసుకుంది!

అర్ధరాత్రి స్వాతంత్ర్యాన
రాక్షస గణతంత్రాలు....
తలలులేని మొండాలు
సుమారు వందకోట్లు
జెండా వందనం చేస్తున్నాయ్
లేదు...లేదు రిహార్సల్స్ వేస్తున్నాయ్!
ఝండా కహాహై హమారా!?
ఇక్బాల్ అరిగిన రికార్డై కీచురాయిలా
విషాదగీతం ఆలపిస్తున్నాడు!

రాజకీయవేషాల్లో వచ్చి
ప్రజాస్వామ్యాన్ని నరికిన వాళ్లకు....
అధికారాన్ని రాక్షస వివాహం చేసుకున్న
వాళ్లకు....
అగ్రతాంబూలం!
జెండా చేతులు కట్టేసి
తీగపై సర్కస్ చేయిస్తున్నారు
దయ్యాలు వేదాలను వల్లిస్తున్నాయ్
ప్రపంచం ఒక రంగ స్థలమని
షేక్స్పియర్ మరలా... మరలా...
ఉపన్యసించాడు
యుద్ధం పుండుపై వ్రాలే
ఈగలను తోలినట్లు కవాతులు! విన్యాసాలు!
దేశం మరణించినట్టు తుపాకులు మోగాయి!
రావణ కాష్టాన్ని భోగిమంటల్లా... బ్లో అప్‌లా...
చిత్రించే వందిమాగధ శకటాలు!
చావుకు పెళ్లికి ఒకే మేళాన్ని పలికే గీతాలాపనలు
మరమరాల ఆరగింపుతో
ఖర్మకాండ తంతు ముగిసింది

గుర్రం జాషువా
కాటి సీను రీ రైట్ చేస్తున్నాడు
జెండాపై కపిరాజు ఇకిలిస్తున్నాడు!
మరుక్షణమే... జెండాకర్రలకు గిరాకీ...
మనిషి చేతిలో జెండాకర్రలు
మొండాలపై జెండాలు
రంగేదైనా కావచ్చు
జెండాలు ఊరేగుతున్నాయ్
కబేళాకు వెళ్లే మూగజీవాల్లా...!
పులి చంపిన లేడి నెత్తురును
పులుముకున్న ఆకాశం...
రుధిరవర్ణాల తేన్పులతో...!
శ్మశానం ఎప్పుడూ
సమాధుల జెండాలనే
వినువీధుల్లో ఎగరేస్తుంది!

అందాల నా పల్లె...

- జావెద్

పచ్చని పైర్లతో
పంట పొలాలతో
ఈత సెట్లతో
సెరువు గట్లతో
ఆలమందలతో
పక్షుల కిలకిల రావాలతో
సూడ సక్కని తల్లి
అందాల నా పల్లె
ఎట్లున్నదో తల్లి
యాదికొస్తున్నది మల్లి

మందారవన్నె సీరగట్టినట్లు
పడమటి దిక్కు
సింగారించుకుంటుండె
సందెపొద్దును సాగనంపుతుండె
మబ్బులు తేరులై రానే వస్తుండె
ఎన్నెల రాత్రిని తేనే తెస్తుండె
సూడ సక్కని తల్లి
అందాల నా పల్లె
ఎట్లున్నదో తల్లి
యాదికొస్తున్నది మల్లి

రచ్చబండకాడ పోరగాల్ల
ముచ్చట్లయితుండె
దోస్తులంతగల్సి ఎన్నెల పాటల
ఆటలాడుతుండ్రి
జానపదాలు జాలువారుతుండె
కట్టమీద అమ్మోరు జాతరైతుండె
సూడ సక్కని తల్లి
అందాల నా పల్లె
ఎట్లున్నదో తల్లి
యాదికొస్తున్నది మల్లి

తొల్కరి సిన్కులకు
భూమి పుల్కరిస్తుండె
లేలేత గరికతో పల్కరిస్తుండె
నాగేటి సాలల్ల మొల్లలైతుండె
తినేటి గిన్నెల్ల మెత్కులైతుండె
సూడ సక్కని తల్లి
అందాల నా పల్లె
ఎట్లున్నదో తల్లి
యాదికొస్తున్నది మల్లి

మోదుగాకుల డొప్పలల్ల
పొన్నపూల గుమగుమల్ల
బంతిపూల రంగులల్ల



మందారం ఎరుపులల్ల
వొరిసేల వొంపులల్ల
తైదుకంకుల పూపులల్ల
పాలపిట్టల అరుపులల్ల
జాలునీటి సెల్మెలల్ల
వాలుపొద్దు తీరులల్ల
యాదజూసిన పల్లెదనం ఉట్టిపడ్తుండె
మనసు కుదుట పడ్తుండె
సూడ సక్కని తల్లి
అందాల నా పల్లె
ఎట్లున్నదో తల్లి
యాదికొస్తున్నది మల్లి.

రుచి

రవ్వ స్వీటు

కావలసిన పదార్థాలు

బొంబాయి రవ్వ-ఒక కప్పు
నీళ్లు-అరకప్పు, పాలు-ఒక కప్పు
జీడిపప్పు-తగినన్ని, కిస్‌మిస్-తగినన్ని
పంచదార-ఒక కప్పు, నెయ్యి-పావు కప్పు
యాలక్కాయలు-ఒకటి లేక రెండు

తయారుచేసే విధానం

ముందుగా స్టవ్‌మీద బాండీ పెట్టాలి. అందులో కొద్దిగా నెయ్యి వేసి వెచ్చబడనివ్వాలి. తర్వాత రవ్వ పోసి మంచి వాసన వచ్చే వరకు వేపి పక్కన పెట్టుకోవాలి. బాండీలో మరలా కొద్దిగా నెయ్యి వేసి జీడిపప్పు, కిస్‌మిస్ వేయించి పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు నీళ్లు, పాలు పోసి బాగా మరగనివ్వాలి. మరుగుతుండగా పంచదార వేసి బాగా కలపాలి. పంచదార కరిగాక రవ్వ పోస్తూ ఉండలు కట్టకుండా కలపాలి. ఆఖరులో వేయించి పెట్టుకున్న జీడిపప్పు, కిస్‌మిస్, మిగిలిన నెయ్యి వేసి బాగా కలపాలి. దించే ముందుగా యాలక్కాయలు పొడిచేసి బాగా కలుపుకోవాలి. రవ్వ స్వీట్ రెడీ.



అటుకుల ఉప్మా

కావలసిన పదార్థాలు

అటుకులు-రెండు కప్పులు, నీళ్లు-అటుకులు తడిపేందుకు సరిపడా, ఉల్లిపాయముక్కలు-ఒక కప్పు, టమాటాముక్కలు-ఒక కప్పు, పచ్చిమిర్చి-ఒకటి లేదా రెండు (చిన్న ముక్కలుగా చేసుకోవాలి), తాలింపు గింజలు-రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు-తగినంత, కరివేపాకు-ఒక రెమ్మ, కొత్తిమీర-ఒక కట్ట, నూనె-తగినంత, చాట్‌మసాలా-కొద్దిగా

తయారుచేసే విధానం

ముందుగా అటుకులను బాగుచేసుకోవాలి. వాటిని నీళ్లతో తడిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యిమీద ఒక బాండీ పెట్టుకొని వేడెక్కాక తగినంత నూనె వేయాలి. నూనె వేడెక్కాక తాలింపు దినుసులన్నీ వేసుకోవాలి. దినుసులు చిటపటమన్నాక అందులో కరివేపాకు, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి కొద్దిగా వేయించుకోవాలి. అవి వేగాక టమాటా ముక్కలు వేయాలి. అవి కొద్దిగా మగ్గాక ఉప్పు వేయాలి. కొద్దిసేపు అయ్యాక కొత్తిమీర, చాట్‌మసాలా వేయాలి. ఆఖరులో తడిపిపెట్టుకున్న అటుకులు వేసి బాగా కలుపుకోవాలి. కొద్దిసేపు అలా తిప్పి స్టవ్ ఆపేసుకోవాలి. అంతే అటుకుల ఉప్మా తయార్.



మరమరాల మసాలా

కావలసిన పదార్థాలు

ఉల్లిపాయ ముక్కలు-ఒక కప్పు
మరమరాలు-2 కప్పులు
ఉప్పు-తగినంత, కారం-తగినంత
చాట్ మసాలా-తగినంత, నిమ్మరసం-2 స్పూన్లు
టమాటా ముక్కలు-పావు కప్పు
క్యారెట్ ముక్కలు-పావు కప్పు
కొత్తిమీర-కొద్దిగా (సన్నగా తరగాలి)

తయారుచేసే విధానం

ఒక పెద్ద గిన్నె తీసుకోవాలి. అందులో మరమరాలు, ఉల్లిపాయ ముక్కలు, టమాటా, క్యారెట్ ముక్కలు వేయాలి. తర్వాత ఉప్పు, కారం, చాట్‌మసాలా వేసి బాగా కలుపుకోవాలి. చివరిగా కొత్తిమీర, నిమ్మరసం కూడా వేసి మొత్తం కలుపుకోవాలి. అంతే మరమరాల మాసాలా తయార్.

కోడిగుడ్డు క్యారెట్

కావలసిన పదార్థాలు

కోడిగుడ్లు-రెండు, ఉల్లిపాయముక్కలు-2 కప్పులు
పచ్చిమిర్చి-ఒకటి లేక రెండు (చిన్న ముక్కలుగా చేసుకోవాలి)
కొత్తిమీర-ఒక కట్ట (సన్నగా కోసి పెట్టుకోవాలి)
ఉప్పు-తగినంత, కారం-తగినంత
క్యారెట్ తురుము-పావు కప్పు, తాలింపు గింజలు-ఒక టేబుల్ స్పూన్
పసుపు-తగినంత, నూనె-తగినంత

తయారుచేసే విధానం

పొయ్యిమీద బాండీ పెట్టి నూనె వెయ్యాలి. నూనె వేడెక్కాక తాలింపు గింజలు వేసుకోవాలి. అవి చిటపట మన్నాక ఉల్లిపాయ ముక్కలు వేసుకొని బాగా వేగనివ్వాలి. తర్వాత ఉప్పు, కారం వేయాలి. తర్వాత క్యారెట్ తురుము వేసి బాగా వేగనివ్వాలి. తర్వాత కోడిగుడ్లు కొట్టి పొయ్యాలి. కొద్దిసేపు కదపకుండా అలాగే ఉంచాలి. తర్వాత బాగా కలిపి కొద్దిసేపు మూత పెట్టాలి. తర్వాత మూత తీసేసి బాగా వేగనివ్వాలి. దించేముందు కొత్తిమీర తురుము చల్లుకోవాలి. అంతే కోడిగుడ్డు క్యారెట్ కూర తయార్.



-ఓ. నవ్య

చూద్దామా

బెనారస్ మ్యూజియం చూతుము రారండి...



స్వాతంత్ర్యానంతరం ఈ కోటలో మహారాజా బెనారస్ విద్యమందిర్ ట్రస్ట్ ఈ పాలకుల వస్తువులతో పాటు మరికొన్ని ఆసక్తికరమైన విశేష కళాఖండాలతో ఒక మ్యూజియంను ఏర్పాటు చేసి ప్రజలకు సంస్థానకాలంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవగతమయ్యేట్లు చేసింది.

వారణాసిని వేరు చేసి భారతీయ సంస్కృతిని ఊహించనైనా ఊహించలేం. భారతీయుల శ్వాసలో భాగమైన వారణాసి (బెనారస్) హిందువులే కాక బౌద్ధులకు, జైనులకు కూడా పవిత్రక్షేత్రం. వారణాసిలో భాగమైన సారనాథ్‌లో అపురూపమైన మ్యూజియం ఉంది. మనదేశం నుండే కాక ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుండి వచ్చే యాత్రికులు ఈ మ్యూజియాన్ని దర్శిస్తుంటారు. కాశీని దర్శించే ప్రతి హిందువు సాంచిని కూడా తప్పకుండా చూస్తాడు! అయితే కాశీలోనే గంగకు తూర్పు గట్టున బెనారస్ సంస్థాన మహారాజులు కట్టించిన రాంనగర్ కోటను కాని అందులో ఉన్న ఆసక్తికరమైన మ్యూజియంను కానీ ఎవరూ పట్టించుకోరు. దీనికి కారణం అక్కడ ఒక మ్యూజియం ఉందన్న విషయం చాలా మందికి తెలియకపోవడమే. ప్రతి సంవత్సరం మన ఆంధ్రా నుండి వేలాదిమంది వారణాసిని దర్శిస్తారు. అలా దర్శించేవారంతా తప్పనిసరిగా వారణాసిలో చూడాల్సిన విశేషం రాంనగర్ కోటలో ఉన్న 'బెనారస్ మహారాజా విద్యామందిర్ మ్యూజియం'.

హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం క్షత్రియులు రాజ్యపాలన చేయాలి. బ్రాహ్మణులు అధ్యయనం, అధ్యాపనలతో పాటు మతపరమైన కార్యక్రమాలను ముందుండి నడిపించాలి. కానీ చరిత్రలో క్షత్రియులు బ్రాహ్మణులై నిర్వహించిన వైదిక కర్మలేవీ మనకు కనిపించవుగానీ, బ్రాహ్మణులు క్షత్రియులై రాజ్యపాలన చేసిన ఉదాహరణలు కొన్ని ఉన్నాయి. అటువంటి ఉదాహరణల్లో ఒకటి బెనారస్‌లో 18వ శతాబ్దంలో మనకు కనిపిస్తుంది. క్రీస్తుపూర్వం 1738వ సంవత్సరంలో మానసరామ్ అనే బ్రాహ్మణుడు బెనారస్‌లో గంగానది తూర్పుగట్టున వున్న రాంనగర్‌లో రాజ్యస్థాపన చేశాడు. ఆ తరువాత వచ్చిన మహారాజా బల్వంత్‌సింగ్ రాంనగర్ కోటను నిర్మించాడు. తదుపరి వచ్చిన ఎందరో రాజులు ఆ కోటకు అనేక కట్టడాలను కట్టి అభివృద్ధి చేశారు. ఈ వంశంలో చివరిరాజు డా॥విభూతి నారాయణ్‌సింగ్ 2000 సంవత్సరంలో చనిపోయారు. ఈ పాలకులు బ్రాహ్మణులైనందువల్ల వీరిని ప్రజలు ద్విజరాజులని పిలిచేవారు.

స్వాతంత్ర్యానంతరం ఈ కోటలో మహారాజా బెనారస్ విద్యమందిర్ ట్రస్ట్ ఈ పాలకుల వస్తువులతో పాటు మరికొన్ని ఆసక్తికరమైన విశేష కళాఖండాలతో ఒక మ్యూజియంను ఏర్పాటు చేసి ప్రజలకు సంస్థానకాలంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవగతమయ్యేట్లు చేసింది.

శిల్ప సౌందర్యం

ఈ మ్యూజియంలో ప్రధానంగా బెనారస్ రాజులు ఉపయోగించిన వస్తు విశేషాలు, ఆ కాలంనాటి సంస్కృతిని తెలిపే వస్తువులనే ప్రదర్శనకు పెట్టినప్పటికీ ఒకటీ అరా మధ్య యుగానికి చెందిన శిల్పాలు కూడా ఉన్నాయి. అటువంటి వాటిలో ప్రధానమైంది క్రీస్తుశకం 9వ శతాబ్దానికి చెందిన చతుర్ముఖి శివలింగం. శిల్పకళాపరంగాను, మతసామరస్య పరంగానూ ఎంతో ప్రాముఖ్యం ఉన్న శిల్పం ఇది. ఈ శివలింగంపై నాలుగు వైపులా గణేశుడు, హర-గౌరి, సూర్యుడు, వరాహం ఆకృతులు చెక్కబడిఉన్నాయి. ఈ లింగం కాశీ విశ్వేశ్వరుని ప్రతిరూపమే అయినా దానిపై చెక్కిన శిల్పాలు శైవ వైష్ణవానికి అభేదం తెలియజేస్తూ మత



సహనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. నిజానికి మధ్యయుగంలో శైవ వైష్ణవాల మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. అటువంటి కాలంలో ఈ శిల్పం ఎంతో విశిష్టమైన పాత్రను పోషించి ఉండాలి. భారతీయ శిల్పాల్లో ఇటువంటి శిల్పం అరుదనే చెప్పాలి.



అంత ఏనుగు ఇంత 'సంరసి'కి లోకువ

ఆనాటి రాజులు, అంతఃపుర స్త్రీలు ఉపయోగించిన పల్లకీలు , గుఱ్ఱపు బగ్గీలు, కార్లు వంటి ప్రయాణసాధనాలు మ్యూజియంలో ఉన్నాయి. ఇవన్నీ దాదాపు 19, 20వ శతాబ్దంలో ఉపయోగించినవే! వీటిలో పండగ ఉత్సవాల సందర్భంలో మహారాజు వాడే వెండి, వెల్వెట్‌లతో నిర్మితమైన 'పద్మపల్లకి' చూడదగింది. అంతఃపుర స్త్రీలు వేసవిలో ప్రయాణించేప్పుడు లోపలి భాగం చల్లగా ఉండేందుకు 'ఖస్' అనే తెరలు అమర్చిన పల్లకీలు ఇక్కడ దర్శనమిస్తాయి.



ఆకాలంలో గజదళం ఎంత ఎక్కువ ఉంటే ఆ రాజు అంత బలవంతుడని భావించేవారు. ఆనాటి వారి అవసరాలకు తగినన్ని ఏనుగులను సేకరించడం ఎంత కష్టమో ఊహించండి. ఎంతో ఆధునిక పరిజ్ఞానం ఉన్న ఈరోజుల్లో సైతం ఏనుగులను పట్టడానికి నానా ఇబ్బందులు పడతాం. బెనారస్ మహారాజుల కాలంలో ఏనుగులను పట్టుకోవడానికి వాటిని అదుపు చేయడానికి ఉపయోగించిన చిన్న చిన్న వస్తువులను చూస్తే చాలా ఆశ్చర్యమేస్తుంది. చిన్న కొండలా ఉండే ఏనుగును వారు 'సందసి' అనే చిన్న ఇనుప పరికరంతో బంధించే వారంటే నమ్మబుద్ధి కాదు. అలాగే గొఖారస్ అనే అతి చిన్న ఇనుపముళ్లున్న పరికరంతో యుద్ధరంగంలో ఏనుగు కదలికలను నియంత్రించేవారంటే ఆశ్చర్యంగా లేదూ!

హౌదాలు

ఇక ఏనుగులపై సౌకర్యవంతంగా కూర్చుని వేటాడడానికో, యుద్ధం చేయడానికో, విహరించడానికో రకరకాల జీనులు ఉండేవి. జీనులంటే గుఱ్ఱపు జీనుల్లాంటివి అనుకుంటే పొరపాటే. ఇవి విశాలంగా ఒక చిన్న సోఫాలాగో, సింహాసనంగానో చూసేవారికి కనిపిస్తాయి. పైన కప్పులేకుండా ఉన్న జీనులను 'హౌదా' అనీ, ఎండావానల నుండి రక్షిస్తూ కప్పు ఉన్న జీనులను 'అంబారీ' అని పిలిచేవారు. ఇవి ఖరీదైన వెండి, బంగారం, దంతం, ఎనామిల్, కేన్‌లతో నిర్మించేవారు. ఇటువంటి వాటిని ఎన్నింటినో మనం ఈ మ్యూజియంలో చూడవచ్చు. ఓ సింహం లేడిమీదకు రౌద్రంగా దూకుతున్నట్లున్న దృశ్యాన్ని వెండితో మలచిన మరో హౌదా చూపరులనెంతో ఆకర్షిస్తుంది. అలాగే దంతంతో చేసిన మరో హౌదాపై ఉన్న చెక్కడాలు అద్భుతంగా ఉన్నాయి. వెండి, ఎనామిల్‌తో రూపొందించిన అంబారీ ఆనాటి రాజదర్పానికి ఒక మచ్చుతునక. వీటన్నింటినీ తలదన్నేట్లు బంగారంతో నిర్మించిన 'పుత్లీహౌదా' బెనారస్ రాజుల సౌభాగ్యానికి ప్రతీక. రాజులన్న తరువాత సైన్యం ఉండటం సహజమే. బెనారస్ సైన్యం ఉపయోగించిన ఆయుధాలు ఆసక్తిని రేకెత్తిస్తాయి. ఈ సైన్యాలు ఒకపక్క కత్తులు, కటారులు, బాణాల వంటి సాంప్రదాయ ఆయుధాలను ఉపయోగిస్తూనే మరోవైపు రకరకాల తుపాకులు, పిస్టళ్లు, ఫిరంగులను కూడా వాడారు. ఈ ఆయుధాలన్నీ మనకు ఇక్కడ దర్శనమిస్తాయి. ఇందులో ముఖ్యమైనది పొడవాటి బ్యారల్ వున్న మాస్ తుపాకి. ఈ గన్ 1872లో జర్మనీలో తయారైంది. దీనిని మొదటి ప్రపంచయుద్ధంలో వాడారు. రెండవ ప్రపంచ యుద్ధంలో వాడిన తుపాకులు కూడా కొన్ని ఈ మ్యూజియంలో ఉన్నాయి.



రకరకాల హుక్కాలు

ఇక్కడి మరో ఆకర్షణ హుక్కా. జహంగీర్ కాలంలో భారతదేశంలో పొగాకు ప్రవేశించిన తరువాత మొఘల్ చక్రవర్తులు తమ దర్బారు సరంజామాలో హుక్కాను కూడా చేర్చారు. బెనారస్ రాజుల కాలంలో నేలపై ఒక పెద్ద హుక్కాను ఉంచి సతక్ అనే ఒక పైపును దానికి అమర్చి ఉన్నత వంశస్థులు సమావేశాలపై ఒకరి తరువాత ఒకరు పొగ గొట్టాన్ని పెట్టి పొగ లాగేవాళ్లు. ఇటువంటి పెద్ద హుక్కాను 'పార్శీ హుక్కా' అని పిలిచేవారు. వెండితోనూ, విలువైన రాళ్లు పొదిగిన పాలరాతితోను చేసిన హుక్కాలను ఈ మ్యూజియంలో చూడవచ్చు. వారణాసి ప్రాచీనకాలం నుండి దంతపు వస్తువులకు ప్రసిద్ధి. బుద్ధుని జాతక కథలలో తరచుగా కనిపిస్తున్న వారణాసిలో తయారైన దంతపు వస్తువుల ప్రస్తావన ఈ విషయాన్ని బలపరుస్తుంది. బెనారస్ ప్రాచీనకాలం నుండి ఇప్పటివరకు దంతపు వస్తువుల విషయంలో తన ప్రత్యేకతను నిలుపుకుంటూనే ఉందని బెనారస్ మ్యూజియంలో ఉన్న 19వ శతాబ్దంనాటి దంతపు వస్తువులు నిరూపిస్తున్నాయి. అలంకరణ వస్తువులు, ఉత్సవాలను ప్రతిబింబించే రకరకాల కళాత్మక బొమ్మలు ఇక్కడున్నాయి.

మనసుదోచే బెనారస్ బట్టలు

అలాగే బెనారస్ మొదటినుండి బట్టల పరిశ్రమకు ప్రసిద్ధి. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలో బుద్ధుడు మరణించినప్పుడు ఆయన భౌతిక అవశేషాలను బెనారస్‌లో తయారైన బట్టతోనే చుట్టారని చెప్తారు ఇప్పటికీ బెనారస్ పట్టుచీరలు మగువల మనసులను దోచుకోవడం తెలిసిందే! బట్టల తయారీలో బెనారస్ వారసత్వాన్ని పట్టిచెప్పే వస్త్రరాజాలు ఈ మ్యూజియంలో మనల్ని మురిపిస్తాయి.

అద్భుతమైన గడియారం

ఇక బెనారస్ సంస్థానంలో ఉపయోగించిన అనేక రకాల దీపాలు, ఆనాటి చిత్రకళను పట్టి ఇచ్చే చిత్రాలతోపాటు తులసీదాస్ తన సొంత దస్తూరితో రాసిన 'రామచరితమానస్' ప్రతినీ ఇక్కడ చూడవచ్చు. అలాగే మన సాలార్ జంగ్ మ్యూజియంలో ఉన్న గడియారం కంటే ఎంతో విలువైన 'ధరమ్ ఘరీ' అనే గడియరం ఇక్కడి ప్రత్యేక ఆకర్షణ. దీన్ని తాళ్లతోను, తూకపురాళ్లతోనూ నిర్మించారు. ఈ గడియారం కేవలం సమయాన్ని మాత్రమే కాక ఆరోజు సూర్యచంద్రులు ఏ స్థానంలో ఉన్నారు, రాశులు, నెల సంవత్సరాలను కూడా సూచిస్తుంది. ఇది భారతీయ మేధాశక్తికి మచ్చుతునక.

ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో విశేషాలు ఇక్కడ దర్శనమిస్తాయి. ఈ రాజులు ప్రజా సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకున్నారో తెలిపే ఏ ఒక్క వస్తువు కూడా మనకు ఈ మ్యూజియంలో కనిపించదు. భారతీయ సంస్థానాధీసులు ఎటువంటి వైభోగాలను వెలగబెట్టారో, ఎంత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారో తెలియజెప్పే నిలువెత్తు సాక్ష్యాలు ఈ మ్యూజియంలోని వస్తు విశేషాలు!

ఓ మంచి పుస్తకం

అమర గాయకుని

అద్భుత గీతావళి

ఘంటసాల గళం నుంచి జాలువారిన గీతాలను పూర్తిగా ఇవ్వడమే గాక ఆయన సంగీత ప్రస్థానానికి సంబంధించిన పలు విశేషాలను పాటల పల్లవులే శీర్షికలుగా బాక్సు కట్టి ఇవ్వడం ఆసక్తికరం. ఆ పాటలు తెలిసిన వారిలో ఆ జ్ఞాపకాలను తట్టిలేపడం, మర్చిపోయిన వారికి మళ్లీ గుర్తు చేయడం, సగం సగం జ్ఞాపకంతో సతమతమవుతున్న వారికి పూర్తి సాహిత్యం సమకూర్చడం, మరీ కొత్త వారికి ఆయన గాన వైభవాన్ని పరిచయం చేయడం వగైరా అనేక విధాల ఈ పుస్తకం ఉపయోగపడుతుంది.



తెర

ఇటీవల హీరో కృష్ణకు పద్మభూషణ్ పురస్కారం లభించగానే ప్రతి ఛానెల్‌లో కనిపించిన దృశ్యం 'తెలుగు వీర లేవరా' అన్న పాట. తెరపై ఎందరో నాయకులు, నాయికలు, ప్రతినాయకులు, విదూషకులు వుండొచ్చు. తెర వెనక దర్శకులు నిర్దేశకులు సాంకేతిక నిపుణులు మరింత మంది వుండొచ్చు. వారు కలసి రూపొందించిన చిత్రాల్లో అమోఘమైన సన్నివేశాలు పోరాటాలు, నృత్యాలు, సంభాషణలు మరెన్నో వుండొచ్చు. కాని - సినిమాల్లో అన్నిటికన్నా ఎక్కువగా గుర్తుండి పోయేవీ, నిరంతరం పెదవులపై కదలాడేవీ మాత్రం అందులోని పాటలే. తరాలు మారినా తరగని మాధుర్యం వాటిలో ఇమిడి వుండటమే ఇందుకు కారణం. సైగల్, మన్నాడే, మహ్మద్ రఫీ, కిశోర్ కుమార్, లతా మంగేష్కర్ వంటి వారి పాటలు అప్పటికీ ఇప్పటికీ భారతీయుల హృదయాలలో వెన్నెల పూలు పూయిస్తూనే వున్నాయి. ప్రేమ వియోగం, విషాదం, వినోదం తదితర రకరకాల సందర్భాలలో మదిలో మెదులుతూనే వున్నాయి. తెలుగు సినిమాకు సంబంధించినంత వరకూ ఆ కోవలో అగ్రగణ్యుడు అమరగాయకుడు ఘంటసాల.

ఘంటసాల పేరు తల్చుకోగానే ఆయన మధుర స్వరం నుంచి జాలు వారిన మనోహర గీతాలు మనస్సును నింపేస్తాయి. వేయికి పైబడిన పాటలు, పద్యాలలో వారి వారి అభిరుచిని బట్టి అనుభూతిని బట్టి ఎన్నెన్నో పాటలు ముప్పిరిగొంటాయి. కూనిరాగాలు తీసేవారైనా వేదికలెక్కి కచేరీలు చేసేవారైనా ఆయన పాటలను పాడకపోతే అంతా అసంపూర్ణమే. అయితే కాలం గడిచేకొద్ది పాటల రాగాలు గుర్తున్నంతగా చరణాలు గుర్తుండవు. వాటిలో మాటలు స్పష్టంగా గుర్తుండవు. ఫలానా పాట వుందని గుర్తించిన తర్వాత దానిలోని సాహిత్యం గుర్తు రాకపోతే చాలా ఇబ్బందిగా వుంటుంది. ఇప్పుడు సీడీలు, టూ ఇన్ వన్‌లు ఎన్ని వచ్చినా లేక టీవీలలో మొత్తం పాటలను అహరహం ప్రదర్శిస్తున్నా వాటిలోని పదాల పొందిక ఖచ్చితంగా తెలుసుకోవడం కష్టంగానే వుంటుంది. ఆ లోటు తీర్చే ఒకే ఒక సాధనం పుస్తకం. అందుకే డివివిఎస్ నారాయణ 'సహస్ర మధుర గీతాలు' పేరుతో ఘంటసాల పాటలను సంపుటీకరించారు. 370 చిత్రాలలో ఆయన పాడిన 1005 పాటలు, పద్యాలు, ప్రైవేటు గీతాలు ఇందులో పొందుపర్చారు. పాటలతో పాటు రచయిత పేరు, సినిమాలో అభినయించిన నటీనటుల పేర్లు కూడా ఇచ్చారు. వీటన్నిటి వల్లా పాఠకుడికి ఆ పాట సంపూర్ణ స్వరూపం కళ్లముందు నిల్చినట్లవుతుంది.

మొదట సంప్రదాయ సిద్ధంగా భక్తి గీతాలతో మొదలెట్టారు. అందులో 'ఏడుకొండల స్వామీ ఓ వెంకట రమణా' వంటి ప్రసిద్ధ గీతాలున్నాయి (వెనకటికి థియేటర్లలో ఈ పాటతోనే సినిమా ప్రదర్శన ప్రారంభించేవారు). తర్వాత దేశభక్తి పాటలు- 'స్వాతంత్రమే మా జన్మహక్కని చాటండి' (రచన తోలేటి) భారతీయుల కళా ప్రాభవమ్మొలికించి తీయగా పాడిన కోయిలమ్మ' అంటూ సరోజినీ దేవిపైన ఆయన రాసిన పద్యాలు, ఆ మొగల్ రణధీరులు తాంతియా తోపే, ఝాన్సీ లక్ష్మిల స్వాతంత్ర్య సమర దీప్తి (రచన ప్రయాగ) వంటి పద్యాలు విద్యా సంస్థల్లోనూ జాతీయ దినోత్సవాల్లోనూ మార్మోగుతూనే వుంటాయి. ఇక 'రావోయి బంగారి మామ' అంటూ కొనకళ్ల వెంకటరత్నం రాసిన జానపద గీతం. దాశరథి రాసిన 'తలనిండ పూదండ దాల్చిన రాణి, వెలిగించవే చిన్న

వలపు దీపం వంటి పాటలు శ్రోతలకు సుపరిచితమైనవే. ఒక కరుణశ్రీ పద్యాలు- పుష్ప విలాపము, కుంతీ కుమారి, అరిజన రేఖ వంటివి మరింత ప్రసిద్ధం. విశేషమేమంటే తెలుగు నాట ఒక గొప్ప పదబంధంగా నిల్చిపోయిన బహుదూరపు బాటసారి, ఇటు రావో ఒక్కసారి అన్న పాట ఆయన స్వయంగా రాసింది కావడం.

లలిత గీతాల తర్వాత పద్యాలు శ్లోకాలు ఇచ్చారు. రంగస్థల కళాకారులు సుదీర్ఘ రాగాలతో పాడిన తెలుగు పద్యాన్ని కొత్త మలుపు తిప్పిన సంగీత స్రష్ట ఆయన. ఘంట సాల గానం, ఎన్టీఆర్ ఎస్వీఆర్ వంటి వారి అభినయం కలగలిపితే ఆ సన్నివేశాన్ని మాటలలో చెప్పడం కష్టమే (అయితే ఎస్వీఆర్‌కు చాలా సార్లు మాధవపెద్ది పాడేవారు). ఉద్యోగ విజయాలులో 'జండాపై కపిరాజు, చెల్లియో చెల్లకో...' వంటి పద్యాలు, కృష్ణునికి సంబంధించిన వివిధ చిత్రాల్లో వీనుల విందు కలిగించాయి. లవకుశ, నర్తనశాల, పాండవ వనవాసం, భూకైలాస్, భీష్మ వంటి పౌరాణిక చిత్రాలకు ప్రాణం పోశాయి. కాళిదాసులో 'మాణిక్య వీణాం ఫలాలయంతీం', వీరాంజనేయలో మనోజవం మారుత తుల్య వేగం వంటి దండకాల్లో గాత్ర మాధుర్యం ఉచ్ఛారణా వైభవం అనితరసాధ్యం. భక్తి ప్రపత్తులతో సంబంధం లేకుండా సంగీతానురక్తి వున్నవారెవరైనా వీటికి తలూపుతారు. ఇవేగాక చిత్రాల్లో లవకుశులకు రామలక్ష్మణులకు మధ్య, శ్రీకృష్ణుడికి నారదుడికి మధ్య, భీముడు దుర్యోధనుడికి మధ్య, రామ రావణుల మధ్య , రావణుడికి హనుమంతుడికి మధ్య పద్య సంభరితంగా జరిగిన సంవాదాలను ఆయన గొంతులో భావ యుక్తంగా వింటాము.

ఇక పాటల విభాగం అకారాది క్రమంలో చాలా సముచితంగా తెలుగు వీర లేవరా తో మొదలవుతుంది. హీరో కృష్ణ ఆయన ఆఖరి దశలో బలవంతం చేసి మరీ పాడించిన ఆ పాట జాతీయ ఉత్తమ గీతంగానూ బహుమతి పొందింది. అమర శిల్పి జక్కనలో 'ఈ నల్లని రాలలో, ఏచటకోయి ఈ నీ పయనం' తదితర పాటలు. ఆ పైన సర్వకాలిక జన రంజక గీతం 'రాజశేఖరా నీపై మోజు తీరలేదురా' వగైరాలు వస్తాయి. అగ్గిదొర, అగ్గిపిడుగు, అగ్గిబరాటా, అగ్గివీరుడు, వంటి జానపద చిత్రాల పాటల తర్వాత చెప్పుకోదగింది అవే కళ్లులో 'మా వూళ్లో ఒక పడుచుంది' అంటూ చిలిపిగా పాడిన పాట. విజయవారి అప్పుచేసి పప్పుకూడులో అప్పుచేసి పప్పుకూడు తినరా ఓ నరుడా, సుందరాంగులను చూసిన వేళల, కాశీకి పోయాను రామా హరి వంటివన్నీ వస్తాయి.

ఈ క్రమంలో వచ్చే వందలాది చిత్రాల పేర్లు, పాటల పేర్లు ప్రస్తావించడం కష్టమైనా ఈ పాటల వైవిధ్యాన్ని వీటిలో ఘంటసాల ఆవిష్కరించిన నవరసాలను చెప్పుకోవచ్చు. వీటిని రాసిన కవుల పరంగా చూసినపుడు కూడా చాలా విశేషాలు తెలుస్తాయి. విప్లవగీతాలకు మారుపేరైన శ్రీశ్రీ కలం నుంచి 'నా హృదయంలో నిదురించే చెలీ (ఆరాధన), ఎవరివో నీ వెవరివో(పునర్జన్మ -శ్రీశ్రీ), ఎవరికి వారౌ స్వార్థంలో (గుడిగంటలు) వంటి మృదు మధుర ప్రేమ గీతాలు జాలు వారాయి. మనసు కవిగా పేరొందిన ఆత్రేయ కారులో షికారుకెళ్లే పాల బుగ్గల పసిడీ దానా (తోడి కోడళ్లు) వంటి చైతన్యవంతమైన గీతం రాస్తే శ్రీశ్రీ 'మనసున మనసై' అంటూ సహజీవన సౌందర్యాన్ని అక్షరీకరించారు. రాసిందెవరైనా ప్రాణప్రతిష్ట చేసింది మాత్రం ఘంటసాలే! ఇల్లరికంలో 'నిలువవే వాలు కనుల దానా' వంటి కొంటె పాటలు ఎంత హుషారుగా పాడారో 'సుడిగాలిలోన దీపం' వంటి విషాదాన్ని కూడా అంతే గొప్పగా ఆవిష్కరించారు. దేవదాసులోనే 'ఓ పార్వతీ' అంటూ అలవోక ప్రేమ గీతం పాడిన కంఠమే 'కుడి ఎడమైతే పొరబాటు లేదోయ్', 'చెలియ లేదు చెలిమి లేదు' వంటి పాటలను అన్నిటినీ మించి 'జగమే మాయ' వంటి పాటల్లో విషాదాన్ని నింపుతుంది. పూజాఫలంలో నిన్న లేని అందమేదో, అడుగు జాడలులో 'తూలీ తూలెను తూరుపుగాలి, ఉయ్యాల జంపాలలో కొండగాలి తిరిగింది', దేశ ద్రోహులులో జగమే మారినది, భక్త తుకారాంలో 'భలే భలే అందాలు' వంటి పాటలను వింటున్నా ప్రకృతి సౌందర్యం కళ్లకు కడుతుంది. 'తోటలో నా రాజు తొంగి చూసెను నాడు' (ఏకవీర) వంటి పాటల్లో ఆయన స్వరం సుశీల కన్నా మృదువుగా ధ్వనించడం చూస్తే పౌరాణికాల్లో పద్యాలతో చెవుల తుప్పు వదిలించిన గొంతు ఇదేనా అని ఆశ్చర్యం వేస్తుంది. మంచి మనసులులో 'శిలలపై శిల్పాలు చెక్కినారు', విచిత్ర కుటుంబంలో 'ఆడవే జలకమ్ములాడవే', కోడెనాగులో 'ఇదే చంద్రగిరి' వంటి పాటలు చరిత్రను పునరావిర్భవింపచేస్తాయి.

గుండమ్మ కథలో 'మనిషి మారలేదు', ఆత్మ బంధువులో అనగనగా ఒకరాజు, ప్రేమ నగర్‌లో 'నేను పుట్టాను', డాక్టర్ చక్రవర్తిలో 'ఎవరో జ్వాలను రగిలించారు', దేవతలో 'బొమ్మను చేసి ప్రాణము పోసి', ధర్మదాతలో 'ఓ నాన్న', నిర్దోషిలో 'మల్లియలారా మాలికలారా', జీవిత చక్రంలో 'మధురాతి మధురం', గుడిగంటలులో 'జన్మమెత్తితిరా అనుభవించితిరా', బతుకు తెరువులో 'అందమె ఆనందం', మురళీ కృష్ణలో 'ఎక్కడ వున్నా ఏమైనా' - ఇలా ఒక్కో పాటలో ఒక్కో ప్రత్యేకత, శాశ్వత నింపిన ఘనత ఆయనది. 'పాడుతా తీయగా చల్లగా, ముద్దబంతి పూవులో మూగకళ్ల వూసులో' వంటిపాటలతో మూగమనసులు, నీవేనా నను పిలిచినది, లాహిరి లాహిరి వంటి పాటలతో మాయబజార్, ఇంకా ప్రేమనగర్, రాముడు భీముడు, మంచి మనిషి, వెలుగు నీడలు, లక్షాధికారి, మనసు మాంగల్యం, భార్యాబిడ్డలు, బుద్ధిమంతులు, దసరా బుల్లోడు, అదృష్టవంతులు, ఆత్మబలం, పూల రంగడు, భార్యాభర్తలు, ధాగుడు మూతలు, దేవుడు చేసిన మనుషులు, జయభేరి చిరంజీవులు, గోవుల గోపన్న, ఒకే కుటుంబం, ఇద్దరు మిత్రులు, ఆత్మీయులు తదితర అనేక చిత్రాల్లో ఆయన స్వయంగానూ , ఇతర గాయనులతోనూ కలసి పాడిన అనేకానేక పాటలు నిత్యం చెవుల్లో మార్మోగుతూనే వున్నాయి. జీవితంలో అన్ని సందర్భాలకూ అన్ని రకాల మానవ సంబంధాలు అనుబంధాలకు అద్దం పట్టే గీతాలు ఆలపించిన ఘంటసాలను అంతిమ యాత్రలో కూడా 'ఈ జీవన తరంగాలలో..' వంటి పాటలు గుర్తు చేస్తాయి. ఆధ్యాత్మిక చింతన గలవారైతే భగవద్గీత శ్లోకాలు వేసుకుంటారు.

ఘంటసాల గళం నుంచి జాలువారిన గీతాలను పూర్తిగా ఇవ్వడమే గాక ఆయన సంగీత ప్రస్థానానికి సంబంధించిన పలు విశేషాలను పాటల చరణాలే శీర్షికలుగా బాక్సు కట్టి ఇవ్వడం ఆసక్తికరం. ఆ పాటలు తెలిసిన వారిలో ఆ జ్ఞాపకాలను తట్టిలేపడం, మర్చిపోయిన వారికి మళ్లీ గుర్తు చేయడం, సగం సగం జ్ఞాపకంతో సతమతమవుతున్న వారికి పూర్తి సాహిత్యం సమకూర్చడం, మరీ కొత్త వారికి ఆయన గాన వైభవాన్ని పరిచయం చేయడం వగైరా అనేక విధాల ఈ పుస్తకం ఉపయోగపడుతుంది. ఇంతటి బృహత్ సంకలనం చేసిన నారాయణరావు అభినందనీయులు. చిత్రాలు, కాగితం విషయంలో ధరకు అనుగుణంగా మలి ముద్రణల్లో పుస్తకాన్ని మరింత చక్కగా తీర్చిదిద్దుతారని ఆశించాలి. ✠



టు మ్రీ

వింత నమ్మకం

మన దేశంలో బోలెడన్ని మూఢ నమ్మకాలున్నాయి. ఎక్కడికైనా బయటికి వెళ్లేటప్పుడు పిల్లి ఎదురొచ్చిందీ అంటే... ఇక అంతే! పని జరగదని ఒక నిర్ణయాకొచ్చేస్తాం. తిట్టుకుంటూ టపీమని కూర్చిండిపోతాం. ఇలాంటి తమాషా మూఢనమ్మకాలు మనకు చాలానే వున్నాయ్. అయితే ఈ విషయంలో మన దేశంతో మరికొన్ని దేశాలు పోటీపడుతున్నాయి. ఫ్రాన్స్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఒక వింత మూఢ నమ్మకం ప్రచారంలో ఉంది. అదేంటంటే పెళ్లికాని మగవాళ్లు పిల్లితోక తొక్కితే వారికి ఒక సంవత్సరం పాటు వధువు దొరకదట. అయితే దీనిని బట్టి పెళ్లి వద్దనుకునే వాళ్లు సంవత్సరానికొకసారి పిల్లి తోక తొక్కితే సరిపోతుందన్నమాట.

నవ్వుల నగేష్ ఇక లేడు... అయినా...!

హాస్యనటుల విజయానికి వారి ప్రత్యేకమైన 'డిక్షన్' 'డైలాగ్ డెలివరీ' ముఖ్య కారణాలు. వచ్చీరాని తెలుగులో 'నగేష్' తెరమీద చెప్పిన డైలాగులు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఇంకా 'తాజా'గా ఉన్నాయి. సాధారణంగా తమిళ తంబీలది కాస్తంత ఓవరాక్షన్... 'లౌడ్ మేనరిజమ్స్'. నగేష్ 'అతి' జోలికి పోకుండా సాధ్యమైనంత 'సహజత'కూ 'స్వాభావికత'కూ అంటుకుని పోవడం అతడి విజయానికి సోపానాలుగా మారాయి. హాస్య రసంతో పాటు కరుణరసాన్ని తగుపాళ్లలో సాధించిన అంతర్రాష్ట్రీయ ఖ్యాతి 'చార్లీ చాప్లిన్'ది. భారతీయ చార్లీ చాప్లిన్‌గా 'నీలికళ్ల అందగాడు' హిందీ చలన చిత్ర పరిశ్రమనేలిన 'దిగ్రేటెస్ట్ షో మ్యాన్' రాజ్‌కపూర్ కృతకృత్యుడయ్యాడు. కాని, ఆయన హీరో బ్రాండ్‌లో కుదురుకున్న మనిషి.

జె.పి.వైద్య

ఎక్కడో, ఎప్పుడో చదివిన పంక్తులివి. భావం ఎందరికి నచ్చుతుందో తెలియదు కాని, వాస్తవికతలను తేల్చి చెప్పిన పంక్తులు...!

"రంగస్థలం మీద నటించగలవాళ్లు, జీవితంలో నటించలేరు. జీవితంలో నటించగలవాళ్లు రంగస్థలంపై రాణించలేరు. జీవితంలో నటించగలవారు లౌక్యులు. రంగస్థలంపై రాణించగలవారు నటులు..."

మన దేశంలో నటులకు కొదవలేదు. హాస్యనటులకూ కొరతలేదు. కొంతమంది హాస్యనటులు 'హీరో'ల పాలిట యముళ్లలా, ప్రేక్షకుల గుండెల్లో 'నవ్వుల పువ్వుల్లా' కలకాలం నిలిచిపోయారు.

2009 జనవరి 31న కడివెడు కన్నీరు మిగిల్చి, ప్రేక్షకుల మనస్సుల్లో వెలితిని కల్గించి 'గుండూరావు' వెళ్లిపోయారు.

గుండూరావు ఎవరబ్బా...

'ఆ..!గుండూరావా? ఎవరబ్బా ఆయనా?' అని అదోరకం చూపులతో, వెర్రిమొహంతో 'పరేషాన్' అయిపోయే మిత్రులకు 1933 సెప్టెంబర్ 27న కర్ణాటక రాష్ట్రంలోని 'చిక్‌మంగళూరు' దగ్గరి 'చెయ్యారు'లో పుట్టి పెరిగి- తెలుగు, తమిళం, మళయాళం, చిత్రసీమలో 'న భూతో న భవిష్యత్'గా వెలిగిపోయిన 'నగేష్' అసలు పేరు 'గుండూరావు' అని తెలియకపోవచ్చు.

కృష్ణారావు, రుక్మిణమ్మ దంపతులకు కలలో కూడా తోచి ఉండకపోవచ్చు- 'గుండూ' సినీ సామ్రాజ్యాన్ని నవ్వులతో ఏలిపారేస్తాడో రోజు అని. అందరూ సగటు మనుషుల్లాగే 'గుండూ' స్వతంత్ర భావాలు వారికి నచ్చలేదు.



'నటన'ను ప్రాణంగా భావించిన 'గుండూరావు' గారివి మహా స్వతంత్ర భావాలు.

"ప్రయోజకుడిని అయితేనే తిరిగి వస్తాను... లేకపోతే మరిచిపోండి" అని ప్రతిజ్ఞ పూనాడు. అలనాటి రైల్వే ప్లాట్‌ఫామ్ మీద 'కూలీ'గా తిప్పలు పడ్డాడు. స్థిరపడ్డాడు. ఎదిగాడు. నాటకాల్లో తన సత్తా చాటాడు. 'కంబ రామాయణం'లో 'కడుపునొప్పితో సతమయ్యేపాత్ర 'గుండూ'ది. ప్రేక్షకులు మెదలు రిక్కించి మరీ చూశారు. 'ఓహో!'- 'అహో' అని మెచ్చుకున్నారు.

శివాజీగణేశన్‌తో పోటాపోటీగా...

అలా సరళ, సరస, సహజ మెప్పుకోలు అందించిన వారిలో తమిళుల ఆరాధ్య సినీదైవం' 'ఎమ్.జి.రామచంద్రన్', కె. బాల్‌చందర్ ఉన్నారు. ఇంకేముంది? 'గుండూరావు' దశ తిరిగింది.. దిశ తెలిసింది... ఆయనను తమిళులు 'నాగేష్'గానూ, మనం 'నగేష్'గానూ గుర్తించాం. నవ్వీ నవ్వీ తలమీద పెట్టుకుని మరీ ఊరేగిస్తూ భక్తి ప్రపత్తులు చాటాం. శివాజీ గణేశన్ డైలాగ్ మాస్టర్..! డైలాగ్ డెలివరీలో ఆయనకాయనే సాటి. 'తిరువిళై యాడల్' చిత్రంలో నగేష్ 'శివాజీ'తో పోటీపడి, విజృంభించాడు. తిరుగులేని స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.

తమిళనాడులో తిరుగులేని 'ప్రజల హీరో' యం.జి.రామచంద్రన్. కత్తి యుద్ధాలైనా, రిక్షా తొక్కుళ్లయినా, హీరోయిన్‌తోపాటు పొదల చుట్టూ తిరిగే ప్రేమ సన్నివేశాలైనా తమిళుల పాలిట అవన్నీ 'రొంబ బావుంది' బాపతే!

ఉత్తరాది వాళ్లకు ఆ స్టయిల్ కాస్తంత 'ఓవర్ యాక్షన్' - 'లౌడ్ మ్యానరిజమ్స్' అన్పించవచ్చు.

కాని- 'ఖయాల్ అప్నా అప్నా! పసంద్ అప్నీ అప్నీ..!!'

యం.జి.ఆర్‌తోపాటు శివాజీ గణేశన్‌తో పోటాపోటీగా 'వారెవ్వా' అన్నట్టు నటించిన 'నగేష్' అనతి కాలంలోనే అత్యుత్తమ హాస్యనటుడిగా

కథా నిలయం
శ్రీకాకుళం

తన 'మార్క్' పదిలం చేసుకున్నాడు.

'సర్వర్ సుందరం' దక్షిణాదిలో పూర్తి సినిమా నేపథ్యంతో రూపొందించబడిన తొలి చిత్రం. అది అటు తమిళనాడులోనే కాకుండా మన 'ఆంధ్రప్రదేశ్'లోనూ విజయ దుందుభి మ్రోగించింది. తన 'ఖాస్ అందాజ్'తో దక్షిణాది ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించిన 'నగేష్' ప్రతి నాయకుడిగా 'విచిత్ర సోదరులు' చిత్రంలో అంతే పకడ్బందీగా నటించి తన సత్తా చాటారు.

'తిల్లానా మోగనంబాల్' శివాజీ గణేషన్, పద్మినీల జోడీతో వెలిగిన తమిళ చిత్రం. అందులో 'దళారి కామిక్ విలన్' పాత్రలో జీవించాడు 'నగేష్'.



'స్వాభావికత'కూ అంటుకుని పోవడం అతడి విజయానికి సోపానాలుగా మారాయి.

హాస్య రసంతో పాటు కరుణరసాన్ని తగుపాళ్లలో సాధించిన అంతర్జాతీయ ఖ్యాతి 'చార్లీ చాప్లిన్'ది. భారతీయ చార్లీ చాప్లిన్‌గా 'నీలికళ్ల అందగాడు' హిందీ చలన చిత్ర పరిశ్రమనేలిన 'దిగ్రేటెస్ట్ షో మ్యాన్' రాజ్‌కపూర్ కృతకృత్యుడయ్యాడు. కాని, ఆయన హీరో బ్రాండ్‌లో కుదురుకున్న మనిషి.

'అపూర్వ రంగాగళ్'లో తాగుబోతు పాత్ర. నీడతో మాట్లాడుతూ 'చీర్స్' అంటూ గ్లాసులు విసిరివేసే నటన. ఆ జోరుకు సినిమా హాల్లో తాగని 'తంబీ'లు కూడా ఉత్సాహంతో కప్పులూ, గ్లాసులూ విసిరేవారట. ఈ ముచ్చట్లకు మనం నవ్వుకోవచ్చు...కాని, ఆట తర్వాత, సినిమా హాల్లో పగిలిన గ్లాసు ముక్కలు ఏరుకునే పని మనుష్యులు ఎంతగా 'రొంబ కష్టం సామీ' అని గోల పెట్టుకొని ఉండొచ్చో ఊహించండి.

1989లో కమల్ హాసన్ 'అపూర్వ సహోదరళ్' తెర మీదికి వచ్చింది. కమల్‌వి నాలుగు విభిన్న పాత్రలు. సరిపడా హాస్య పాత్ర నగేష్‌ది. 1993లో 'మగళీర్ మట్టుకు'లో కమల్‌తో జోడీగా 'చచ్చిన మనిషి' పాత్ర... 2007లో 'దశావతారం'... ఇలా కమల్‌తో సినిమాల్లో ఎంతో ఇమిడిపోయిన పాత్రలు వేసి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాడు 'నగేష్'.. 'చాచీ 420'లో కమల్‌ది స్త్రీపాత్ర... అద్భుతంగా నటించాడాయన. మేకప్ మ్యాన్‌గా వేసిన 'పాత్ర'ధారిని ఎవరు మరచిపోయారనీ?

కష్టాలూ కన్నీళ్లూ సుపరిచితాలే

దక్షిణ ముంబళం మద్రాసులోని ఒక మూల ప్రాంతం. గీత రచయిత 'వాలి' నటుడైన శ్రీకాంత్‌తో ఒక చిన్నగదిలో అరకొరగా సినీ జీవితం ప్రారంభ దినాల్లో 'కష్టాలేమిటో' నగేష్ స్వయంగా అనుభవించాడు.

ఆ తర్వాత తన 'మార్క్' హాస్యంతో ప్రేక్షకులను హాస్యవల్లరిలో ముంచి 'దట్ ఈజ్ పాసిబుల్ ఓన్లీ విత్ నగేష్'లా కృతకృత్యుడయ్యాడు. ఆ రోజుల్లో దక్షిణాదిన పేరున్న హీరోలు 'నగేష్' వచ్చే దాకా ఓపిగ్గా ఎదురు చూసేవారంటే ఆయన 'తడాఖా' ఏమిటో అర్థం కాదా ఏమి?

నటన నిండా సహజత్వం

హాస్యనటుల విజయానికి వారి ప్రత్యేకమైన 'డిక్షన్' 'డైలాగ్ డెలివరీ' ముఖ్య కారణాలు. వచ్చీరాని తెలుగులో 'నగేష్' తెరమీద చెప్పిన డైలాగులు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఇంకా 'తాజా'గా ఉన్నాయి.

సాధారణంగా తమిళ తంబీలది కాస్తంత ఓవరాక్షన్... 'లౌడ్ మేనరిజమ్స్'. నగేష్ 'అతి' జోలికి పోకుండా సాధ్యమైనంత 'సహజత'కూ

టాలీవుడ్‌లో తనదైన స్థానం

అటు 'బాలీవుడ్'లో హాస్యాన్నీ- కరుణ రసాన్నీ బ్యాలెన్స్‌గా సాధించిన మహనీయులు హాస్య నటులు మహమూద్, ఓం ప్రకాష్. మన తెలుగు 'దిలీప్ కుమార్', చలం ఆ తర్వాతి రోజుల్లో కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం... తన సత్తా చాటారు. ఆ పని 'టాలీవుడ్'లో చేసిన ఖ్యాతి 'నగేష్'దే! సందేహం లేదు.

తెలుగువారి అభినయ రాముడు 'ఎన్టీఆర్'తో 'రాముని మించిన రాముడు' 'మనుషులంతా ఒకటే' 'కొండవీటి సింహం' 'జస్టిస్ చౌదరి'లోనూ, నరేష్ ప్రొడక్షన్‌వారి 'సోగ్గాడు', 'సావాసగాళ్లు', 'ఇంద్రుడు-చంద్రుడు', 'తొలి ప్రేమ'తో తెలుగువారి గుండెల్లో పదిలమైన స్థానాన్ని పొందాడు 'నగేష్! తెలుగులో ఆయన నటించిన చివరి చిత్రం 'జై భద్రకాళీ' విడుదల కావాల్సి ఉంది.

ఒడలు బళ్లవుతాయనీ...

హాస్యనటుల్లో వేదాంత ధోరణి ఎక్కువంటారు పెద్దోళ్లు... వారే మరో మాట కూడా చెప్పారు 'ఒడలు బళ్లవుతాయనీ!'

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నగేష్ నష్టపోయాడు. ఎంజిఆర్.తో గొడవపడి కొరివితో తల గోక్కున్నంత తిప్పలనూ అనుభవించాడు. చెన్నైలోని ఆయన 'నగేష్ థియేటర్' 'సీజ్' అయ్యేంత వరకూ వ్యవహారం సాగింది.

ఇంత గొడవలోనూ 1000 చిత్రాలు పూర్తి చేసిన ఘనతనూ సాధించాడు.

'ఏ తప్పూ చేయకుండా ఎడాపెడా దెబ్బలు తినేది తబలా, మృదంగం, డోలూ! ఇలాంటి వారు మనుష్యుల్లోనూ ఉంటారు లెండి...' అని చిరునవ్వుతో చెప్పిన నగేష్ స్వానుభవం మాటలు అక్షర సత్యాలు!

'ఎన్ ఉయుర్ ఇరకరదు వరక్యుం.. అంద నటరాజుదా ఎన్ సర్వస్యం' అంటూ తిరిగిరాని లోకాలకు పయనమై పోయిన 'గుండూరావు' ఉరఫ్ 'నగేష్' మనలాంటి 'రొంబ గ్రేట్ అభిమానులున్నంతకాలం గుండెల్లోనే నవ్విస్తూ ఉంటాడు'. ఈ మాటలు అక్షరాలకు అందని సత్యాలు!!

✠

'దశావతారం' ప్రెస్ మీట్ సందర్భంగా కమల్‌తో

5 పక్షులెక్కడ?

హేయ్ చిన్నారులూ...ఇక్కడ మీకు ఎన్ని పక్షులు కనిపిస్తున్నాయి? రెండా?! కానే కాదు. ఇక్కడ మొత్తం ఐదు పక్షులున్నాయి. సరిగా చూడండే. మిగతావి కూడా కనిపిస్తాయి.

పదాలు కనిపెడదాం

హాలో ఫ్రెండ్స్... ఇక్కడ బోలెడు అక్షరాలు, పక్కనే కొన్ని పదాలు ఉన్నాయి. మీరు ఏంచేయాలంటే ఆ పదాలు ఈ అక్షర సమూహంలో ఎక్కడున్నాయో వెతికి సున్నా చుట్టాలి. అయితే ఆ పదాలు ఎలాగైనా అంటే... నిలువుగా గానీ, అడ్డంగా గానీ ఉండొచ్చు.

acordeon
alegria
bailar
bailes
bajo
bandera
blanco
burrito
celebracion
colores radiantes
comida
cosas tipicas
fiesta
globos
guitarra
maracas
mexico
musica
pinata
puebla
risa

C	E	L	E	B	R	A	C	I	Ó	N	M
K	P	K	É	B	A	B	O	M	M	M	U
F	I	É	J	A	U	J	L	S	C	É	K
B	Ñ	W	É	L	C	R	O	A	V	X	S
B	A	I	L	E	S	M	R	C	N	I	O
U	T	O	P	G	B	O	E	I	E	C	B
J	A	M	U	R	G	J	S	P	T	O	O
M	E	A	E	Í	B	O	R	Í	T	O	L
A	I	R	B	A	R	R	A	T	I	U	G
J	O	A	L	Ñ	X	R	D	S	N	A	V
D	K	C	A	R	A	L	I	A	B	L	E
Ó	B	A	N	D	E	R	A	S	Y	I	R
M	Ú	S	I	C	A	Ú	N	O	A	U	D
X	R	M	J	W	S	K	T	C	M	G	E
H	O	A	C	O	R	D	E	Ó	N	Á	W
C	X	L	O	M	A	T	S	E	I	F	É



నవ్వు - కోపం

హేయ్ ఫ్రెండ్స్.... ఈ బొమ్మలో ఇద్దరు మిత్రులు నవ్వుకుంటున్నట్టు ఉందికదా. అయితే వారు కోపంగా పోట్లాడుకుంటున్నట్టు చేయాలి. ఎలాగబ్బా.... తెలీకపోతే జవాబు చూడండి.

నక్క ఎక్కడుందో...

హాలో బుజ్జాయిలూ...కింద బొమ్మను చూశారుగా. దానిలో ఒక సైనికుడు గుర్రం మీదున్నాడు. ఇంకా కొన్ని కుక్కలు కూడా ఉన్నాయి. మరి అందులోనే ఒక నక్కకూడా ఉంది. ఇంతకీ అదెక్కడుందో కనిపెట్టండి.

చుక్కలు కలపాలోచ్



దారి కనిపెడదాం

పండిట్ గంగారాం

బీర్బల్ కథలు



23 రావాలి

పిల్లలూ...ఇక్కడ ఉన్న త్రిభుజంలో 1నుండి 9 అంకెల వరకూ వేయండి. మూడు లైన్లలోని నాలుగు అంకెల మొత్తం ఎటునుండి చూసినా 23 రావాలి. కానీ వేసిన అంకె వేయకూడదు మరి.

జవాబులు:

అట్టమీది కథ

సంతానలక్ష్ములు

ప్రకృతి భలే విచిత్రమైనది. ఒకచోట అపారంగా ప్రసాదిస్తే మరోచోట అమాంతం తగ్గిస్తుంది. ఒక ప్రదేశంలో సకల సౌభాగ్యాలూ అందిస్తే మరో ప్రదేశంలో సర్వకరువులూ కురిపిస్తుంది. ఒకరికి గంపెడు పిల్లల్నిస్తే, మరొకరికి ఆ వూసే లేకుండా చేస్తుంది. ఇటువంటి నేపథ్యంలో నిజంగానే గంపెడు పిల్లల్నిగన్న తల్లులు- సంతానలక్ష్ములు, అడపాదడపా మన దృష్టికి వచ్చి, ఆశ్చర్యాన్ని కలగచేస్తుంటారు.

డా॥ కాకర్లమూడి విజయ్

ఇటీవలే అమెరికాలో ఒకావిడకి ఒకే కాన్పులో ఎనిమిదిమంది పిల్లలు పుట్టారు. ఇది మనకే కాకుండా సాక్షాత్తూ ఆ సంతాన లక్ష్మికి కూడా ఆశ్చర్యమేనట. కారణం ఆవిడ ఏడుగురు పిల్లల్నే ఊహిస్తుంటే ఎనిమిదవ శిశువు కూడా జన్మించడం. ఇంకో విశేషం ఆవిడకు ఈ ఎనమండగురు పిల్లలకంటే ముందే ఆరుగురు పిల్లలుండటం. మారో విశేషం ఆవిడకు ఇంతవరకూ వివాహం కాకపోవడం. ఆవిడకి కృత్రిమ గర్భధారణ (ivf- ఇన్‌విట్రో ఫర్టిలైజేషన్) ప్రక్రియ ద్వారా సంతానం కలుగుతోంది.

సాధారణంగా మానవులలో ఏకశిశువు జననం జరుగుతుంది. కానీ కొంతమంది శాస్త్రవేత్తలు మానవులకు ఒకేసారి ఇద్దరు పిల్లలు జన్మించడానికి కావలసిన సామర్థ్యం ఉందనీ, ఆ కారణంగా మహిళల్లో రెండు అండాశయాలు రెండు చూశకాలున్నాయని వాదిస్తారు. అందువల్ల ప్రకృతిలో కవలలు, ముగ్గురు శిశువుల జననం కాస్త సాధారణంగానే కనిపిస్తుంటుంది. అంతకు మించిన బహుళజననాలు ఇతర జంతువులలో వివిధ స్థాయిలలో సామాన్యమే అయినా మానవులలో అరుదు, అందునా సహజ పద్ధతిలో మరీ అరుదు.

అసలు కవలలైనా, బహుజననాలైనా ఎలా జరుగుతాయో తెలుసుకోవాలంటే కాస్త శాస్త్రీయ వివరణ అవసరం. మహిళలు నలభైవేల అండాలను ఉత్పత్తి చేయగల శక్తి కలిగి ఉంటారు. యుక్తవయస్సు వచ్చేసరికి ఆ సంఖ్య దాదాపు 400-500కి పడిపోతుంది. నెలకు ఒక అఒడమే విడుదలవ్వడం దాదాపు 40 ఏళ్ల అండోత్పత్తి కాలం కలిగి వుండటంవల్ల 40×12=480 అండాలు విడుదలయ్యే అవకాశం వుంది. కానీ ఒక అండం ఫలదీకరణ చెంది శిశువవుగా మారడం ప్రారంభించాక దాదాపు 10-12 నెలలు అండం విడుదల కాదు. అ లెక్కన చూసుకుంటే సగటున ఒఇక స్త్రీ తన జీవిత కాలంలో నలభైమంది పిల్లలకి జన్మనివ్వవచ్చు!

అయితే ఇఇదంతా సూత్రప్రాయంగానే సుమా? వాస్తవంగా జరగాలంటే అనేక పరిస్థితులు నియంర్రతిస్తాయి.

అనుక్షణం అసంఖ్యాక జీవప్రక్రియలు గతి, క్రమం తప్పకుండా జరిగే జీవ వ్యవస్థలో అప్పుడప్పుడు చిన్న చిన్న 'పొరపాట్లు' జరుగుతుంటాయి. అటువంటి పొరపాట్లవల్లే కవలలుగానీ అంతకు మించిన జననాలుగానీ సాధ్యమౌతాయి. ఒక అండం ఒకే వీర్యకణంతో ఫలదీకఱణ చెందుతుంది. కొన్ని అరుదైన సందర్భాలలో రెండవ అండం కూడా విడుదలై, అదీ ఫలదీకరణ చెందితే గర్భాశయంలో రెండు పిండాలు అభివృద్ధి చెందుతాయి. ఇలా ఏర్పడిన రెండు పిండాలు వేర్వేరు శిశువులుగా అభివృద్ధి చెంది, కవలలుగా జన్మిస్తారు. ఇలా రెండు వేర్వరు పిండాలనుండి జన్మించిన కవలలలు ఓకేలా వుండవచ్చు. ఉండకపోవచ్చు. ఫలదీకరణ చెందిన అండం విభజన జరపడం ప్రారంభిస్తుంది. ముందుగా రెండు, ఆ తరువాత నాలుగు, ఆ తరువాత ఎనిమిది... ఇలా విభజించుకుంటూ పిండ దశకు చేరుతుంది. ఆ క్రమంలో రెండుగా చీలిన అండం. పొరపాటుగా రెండు వేర్వేరు పిండాలలా అభివృద్ధి చంఎదడం ఆరంభిస్తుంది. అలా ఏర్పడిన కవలలు ఇద్దరూ కచ్చితంగా ఒకేలా వుంటారు. (ఎందుకంటే వారు ఒకే అండం నుంచి వచ్చారు గనుక)

ఇక అప్పుడప్పుడు ఒక అండం నుండి ఒక శిశువు, మరో అండం నుండి కవలలు ఏర్పడి ట్రిప్లెట్స్‌గా జన్మించే అవకాశమూ వుంది. ఇంకా ఇతర కారణాలూ వున్నాయనుకోండి. కానీ అవి మరింత సక్లిష్టమైనవి, అరుదైనవి. కానీ అధునాతన సంతాన సాఫల్య ప్రక్రియల్లో భాగంగా బహుళ జననాలు తరచూ సాధ్యమౌతున్నాయి. తాజాగా 'అష్ట సంతానం' కూడా అటువంటి కృత్రిమ సంతాన ప్రక్రియల్లో భాగమే.

ప్రకృతిలో పొరపాట్లు మామూలుకంటే అధికంగా సంతానాన్ని ఎలా ఇస్తున్నాయో, అటువంటి పొరపాట్లే అసలు సంతాన యోగం లేకుండా కూడా చేయగలవు. అనేకానేక కారణాలవల్ల అండం విడుదల నుండి ఫలదీకరణ వరకూ శరీరంలో సాధ్యం కాకపోవచ్చు. అటువంటి సందర్భాల్లో కృత్రిమ గర్భధారణ కూడా సంతాన ప్రాప్తికి మార్గమే అవుతుంది. ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్)గా పిలువబడే ఈ ప్రక్రియలో స్త్రీ అండాన్ని శరీరం నుండి వెలుపలికి తీసి, పురుష





బహు సంతానం -భిన్న సందర్భాలు

మాయాన్ల కాలంలో కవలల్ని ఒక అద్భుతంగా చూసేవారు. ఒకే ఆత్మకు రెండు రూపాలని వారు కవలల్ని పరిగణించేవారు. రోమన్ల కాలంలో కవలలు అబ్బాయిలైతే శుభమని, అమ్మాయిలైతే అశుభమనీ భావించేవాళ్లు. రష్యాలో 1707-1782 మధ్య కాలంలో జీవించిన ఫియొడోర్ వాసిల్యేవ్ మొదటి భార్య 69 మంది పిల్లల్ని కని రికార్డు నెలకొల్పింది. అందులో 16 జతల కవలలు, ఏడుసెట్ల త్రిసంతానం, నాలుగుసెట్ల చతుర్సంతానం ఉన్నారు. ఆమె 1725-1765 కాలంలో 27 సార్లు ప్రసవించింది.

అచ్చం ఒకేలా, అచ్చు గుద్దినట్లుండే అయిదుమంది పిల్లలు 1934లో కెనడాలో జన్మించారు. ఆరుగురు పిల్లలు ఒకేసారి జన్మించిన మొదటి ఉదంతం ఇంగ్లాండ్‌లో అక్టోబరు2, 1968లో నమోదైంది. ఏడుగురు సంతానాన్ని ఏకకాలంలో కన్న సందర్భం 15వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో సంభవించింది. ఇక అష్ట సంతానం 1967లో మెక్సికోలోనూ, 1979లో ఇటలీలో నమోదైంది. ఆస్ట్రేలియాలో 1971లో ఒకేసారి తొమ్మిదిమంది పిల్లలు పుట్టారు. కానీ వారిలో ఎవరూ జీవించలేదు. బ్రెజిల్లో 1946లో ఏకకాలంలో పదిమంది పిల్లలు పుట్టారు. సంతాన సాఫల్య మందులు వాడిన ఒక మహిళ నాలుగు నెలల గర్భం తరువాత ఆమెనుండి 15 పిండాలను తీశారు. ఈ సంఘటన 1971లో ఇటలీలో జరిగింది.

వీర్యకణంతో ఫలదీకరణ జరగని పరిస్థితులను శరీరం బయట సరిచేయడం స్థూలంగా ఐవిఎఫ్‌లో కీలకం. ఈ ప్రక్రియ ప్రతిసారీ విజయవంతం కాకపోయినా చాలాసార్లు సత్ఫలితాలనే ఇస్తూ వస్తోంది. ఇదే ప్రక్రియలో బహుళ పిండాలను గర్భావయంలోకి ప్రవేశపెట్టి బహుళ జననాలను పొందవచ్చు. గత నెలలో కాలిఫోర్నియాలో అష్ట సంతానాన్ని పొందిన మహిళ కూడా ఇటువంటి కృత్రిమ గర్భధారణ ప్రక్రియనే ఎంచుకోవడం విశేషం. అయితే బ్రిటీష్ గడ్డపై ఇలా ఫలదీకరణ చెందించిన అండాలను రెంటికంటే మించి గర్భాశయంలోకి ప్రవేశపెట్టకూడదనే చట్టం వుంది. అమెరికాలో అటువంటి నియంత్రణ లేదు. ఇలా బహుళ జననాలు సంభవించడానికి మరో కారణం ఫర్టిలిటీ డ్రగ్స్ సంతాన సాఫల్య మందులను అధికంగా వాడటం. అటువంటి మందులు అండోత్పత్తిని అధికం చేసే అవకాశం ఉంది. మాండీ ఆల్‌వుడ్ అనే మహిళ 1996లో అటువంటి మందుల కారణంగానే ఎనిమిదిమంది పిల్లల్ని పొందింది. కానీ శిశువులు ప్రసవ సమయానికి చనిపోయారు.

పిల్లలపై - స్వంతంగా పిల్లల్ని కడంపై ఎంతైనా ఇష్టం వుండొచ్చుగాక, బహుళ సంతాన్ని కనడం కాస్త ప్రమాద భరితమైన చర్యే అంటారు వైద్యులు. ఎనిమిదిమంది పిల్లలకి జన్మనివ్వడమంటే ఎనిమిది రెట్లు ప్రమాదమని కాదుగానీ, గర్భాశయంలో ఎనిమిది చోట్ల పిండ ప్రతిష్టాపన (పెరుగుతున్న పిండం గర్భాశయ గోడలలోకి అతికి వుండటం) జరుగుతుంది. అంటే అన్నిచోట్లా రక్తస్రావం జరిగే అవకాశం ఉంటుంది. సాధారణంగా అధిక సంఖ్యలో బహుళ జననాలను ముందుగానే కనిపెట్టడం కష్టం కాబట్టి, కనిపెట్టిన తరువాత కాబోయే తల్లులు అంగీకరిస్తే వాటిలో కొన్ని పిండాలను అబార్ట్ చేసేవీలుంది. డాక్టర్లు అటువంటి అంగీకారం కొరకు అడుగుతారు కూడా. కానీ చలామంది మహిళలు అందుకు అంగీకరించరు.

బహుళ జననాలు సర్వసాధారణంగా శరీంలోపలే పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినవై వుండవు. ప్రిమెచ్యూర్- తొమ్మిది నెలలకంటే చాలా ముందుగానే ప్రసవాలు అధికం. అందువల్ల శిశులందరూ ఆరోగ్యంగా కంటే సురక్షితంగా జన్మించడమే ప్రధానం. సాధారణంగా ఆ శిశువులు శ్వాస సమస్యలు, పాల సమస్యలతో ఇబ్బంది పడతారు. టెక్సాస్‌లో 1998లో జన్మించిన అష్ట సంతానంలో ఒకరు వారం తరువాత మరణించారు. మిగిలిన ఏడుగురు గత డిసెంబరులో పదవ జన్మదినాన్ని జరుపుకున్నారు. వారిని పెంచడం ఫుల్‌టైం పని అని ఆ పిల్లలతల్లి కెమ్‌చుక్వూ చెబుతోంది. అయితే అందరూ కెమ్ చుక్వూ అంత అదృష్టవంతులు కారు. టర్కీలో 1985 లోలనూ, యుకెలో 1996లో అష్ట సంతానాన్ని పొందిన తల్లులు తమ పిల్లల్నందిరినీ కోల్పోయారు. ఇటలీలో 2000 సంవత్సరంలోనూ, 1967లో మెక్సికోలోనూ జన్మించిన ఎనిమిదేసి పిల్లల్లో ఇద్దరు చొప్పున జన్మించిన 14 గంటల్లోగా మరణించారు. ఆస్ట్రేలియాలో ఒక మహిళకు నవసంతానం కలిగినా, వారంలోగా అందరూ చనిపోయారు.

ఇటువంటి సమస్యలు ఒక పక్కనుంటే, జీవించివున్న పిల్లల్ని పెంచడం అనేది మరో సమస్య. అధిక సంతానం సామాన్యమైన మన దేశంలో 'ఎలాగోలా' పిల్లల్ని పెంచేస్తారు గానీ, వాస్తవంగా అది ఎంత శ్రమతో కూడుకున్నదో ఊహించలేనిది కాదు. సగటున ఒక శిశువుకి పాలుపట్టి ఇతర అక్కరలు తీర్చడానికి రోజులో కనీసం 10 గంటలు వెచ్చిస్తారు తల్లులు. మరి ఎనిమిది మందిని సాకాలంటే?! ఇది కేవలం భోజనం శుభ్రత అవసరాలకే. మరి ఆ పిల్లలందరూ ఒకేసారి పెరుగుతుంటే వారి ఆరోగ్యం, వారి మధ్య సంబంధాలు.... ఆలోచనకే భయం కలిగిస్తున్న విషయం.

చాలా మతాలలో, సమాజంలో సంతానోత్పత్తిని కృత్రిమంగా పెంచడం గురించి ప్రస్తావన లేదుగానీ కృత్రిమంగా నియంత్రించడంపై ఆక్షేపణలున్నాయి. సంతానవృద్ధి దైవకృప అనే భావన మూలంగా కుటుంబ నియంత్రణపై మక్కువ తక్కువ చూపించేవారు అనేకం. ఇప్పుడిప్పుడు విద్యాధికులలో, ఉద్యోగస్తులలో, ఏక సంతాన వ్యవస్థవైపు మొగ్గు కనిపిస్తోంది. అందుకు కూడా వారేమీ మనస్ఫూర్తిగా ఇష్టపడిన వారు కాదు- ఆర్థిక లోటుపాట్లవల్ల వారు అయిష్టంగానైనా అటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు. పిల్లల్ని పెంచడంలో (వారికి చదువు, ఆరోగ్యం, ఇతర సౌకర్యాలు) సాధక బాధకాలు మాత్రం తండ్రుల్ని వేధిస్తూనే వుంటాయి. "ఎనిమిదిమంది సంతానాన్ని ఒకేసారి పెంచడం అనూహ్యం. నాకు తెలిసి అసాధ్యం కూడా. కోట్లు సంపాదించేక సినిమా స్టార్లు కూడా బహుళ సంతానాన్ని (ఒకేసారి) ఇష్టపడక పోవచ్చు" అని చెప్పాడు ఒక బ్యాంకులో పనిచేసే నవీన్.

"మాకు ఇద్దరు సంతానం. ఇద్దరూ అమ్మాయిలే. మేమిద్దరమూ ఉద్యోగాలు చేస్తున్నా మా పిల్లల పెళ్లి తలచుకుంటేనే భయంగా వుంది" అన్నారు వికాస్‌సింగ్ దంపతులు. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వీరు ప్రస్తుత పరిస్థితిలో మరింత ఆందోళనకు గురౌతున్నారు. "అబ్బాయికోసం

కవలల పుట్టిళ్లు

ఈ భూమ్మీద మరే ప్రదేశంలోనూ లేనంతగా కవలల జననాలు కలిగే ప్రదేశం ఆఫ్రికాలోని ఇగ్బో-ఓరా అనే చిన్నవూరు. ఈ వూరిలో కనీసం ఒకజత కవలైనా లేని ఇల్లు లేదంటే ఆశ్చర్యం కలగక మానదు. ప్రతి 1000 జననాలలో దాదాపు 50 జతల కవలలు అక్కడ జన్మిస్తుంటారు. కవలలు అక్కడ శుభసూచికం. గర్భిణులు కవలలు కావాలని మొక్కుతుంటారు. కవలలకు అద్భుత శక్తులుంటాయనీ, వారికి హాని తలపెట్టిన వారికి కీడు జరుగుతుందని ఆ వూరివాళ్ల విశ్వాసం.

ఈ కవల సంతానాభివృద్ధికి కారణం అక్కడివాళ్లు తినే ఒకరకం దుంప అంటారు. అయితే అటువంటిదేమీ లేకపోవచ్చని ఆధునిక శాస్త్రం అంటోంది. ఆ వూరిలో వాళ్లు వ్యవసాయంపై ఆధారపడతారు. వారి ఆదాయం అంతంత మాత్రమే. కానీ కవల పిల్లలను కోరుకోవడంవారు మానలేదు. కవలల్నికనడం కూడా!

ఆఫ్రికానే కాదు, మనదేశంలోనూ కవలల పుట్టిల్లు ఒకటుంది. కేరళలోని మలప్పురం జిల్లాలోని కొడిని అనే వూళ్లో కూడా అధిక సంఖ్యలో కవలలు జన్మిస్తున్నారు. ఇక్కడి పురుషులకు బయటివూళ్ల అమ్మాయిలతో వివాహాలు జరిగినా వారికీ కవలలే పుట్టడం విశేషం!

ప్రయత్నిద్దామనుకున్నాం. కానీ ఇప్పుడు ఆ ఆలోచనకు స్వస్తి చెప్పాం" అంటున్నారు.

"కవలలు పుట్టిన కొన్ని సంవత్సరాల వరకూ బాగానే వుంటుంది. కానీ వాళ్లు పెరిగే కొద్దీ సమస్యలు మొదలౌతాయి. ఒక్కరికన్నా ఎక్కువ సంతానం అనవసరం" అంటాడు ఆటోడ్రైవర్ శ్రీశైలం. అతనికి అష్టసంతానం విషయం చెబితే "ఎవరి పిచ్చి వాళ్లకు ఆనందం" అంటూ నవ్వేశాడు. ముద్దొచ్చే దశలోనే ఎంతమంది పిల్లలైనా ముచ్చటగానే వుంటుంది. కానీ పెరిగే అవసరాలు ఆ ముచ్చట్లను తుంచేస్తాయి. 'జంతువుల్లో లాగా, పుట్టిన సంతానం స్వతంత్రంగా బతికే వీలు మనుషుల్లో త్వరగా రాదు. అవి పాలు తాగే దశవరకే తల్లిదండ్రులపైన ఆధారపడతాయి. కానీ మానవ సంతానం అలాకాదే! పెళ్లి అయ్యాక కూడా తల్లిదండ్రులపై ఆధారపడతారు. ఇదే ప్రధాన సమస్య" అంటున్నారు సురేష్ మూర్తి. ఏతావాతా అధిక సంతానమంటే ఇంకా ఇష్టపడేవాళ్లు

వున్నారు. ఇల్లంతా పిల్లలతో సందడిగా, కళకళలాడుతూ వుండాలని చాలామంది కోరుకుంటారు. కానీ పిల్లలు 'పిల్లల్లా' ఎక్కువ కాలం వుండరు. వారితోపాటే పెరిగే ఖర్చులు చాలామందిని అధిక సంతాన ఆలోచన నుండి దూరం చేస్తున్నాయి. 'అమెరికాలో అయితే ఓకే. ఇక్కడ ఒకేసారి ఎనమండుగురు పిల్లల్ని సాకే దమ్ము ఎవరికుంది?" అని ప్రశ్నిస్తున్నాడు హోటల్ వెయిటర్‌గా పనిచేస్తున్న అన్వర్. ఇక అసలు సంతానం లేనివారూ అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. "అంతమంది వద్దుగానీ ఒక్కరుంటే మాకదే బంగారం" అంటూ ఆశావహంగా చూశారు రామ్‌రెడ్డి దంపతులు. నగరంలో ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం దగ్గర వీళ్లు ట్రీట్‌మెంట్లలో అధిక సంతానం పొందే అవకావం వుందని చెబితే "అమ్మో! అది ఆలోచిస్తేనే భయంగా వుంది" అన్నారు వాళ్లు. నిజమే. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే ఎంతమంది సంతానాన్నైనా సంతోషంగా భరించడం వీలౌతుంది. కానీ అటువంటి పరిస్థితులు ఎంతమందికి వుంటాయి? అయినప్పటికీ పురాతన కాలం నుండీ సమృద్ధి సంతానంపై దృష్టి కొనసాగుతూనే వుంది. అడపాదడపా ఆశ్చర్యకరమైన బహుళ సంతానాలు కలుగుతూనే వున్నాయి.

✠

సరదాగానే వుంటుంది కానీ...

డాక్టర్ పురాణం బాలాంబ,
స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు,
హైదరాబాద్.

ఒకే కాన్పులో ముగ్గురు/నలుగురు/ఐదుగురు/ ఎనిమిది మంది శిశువులు జన్మించారన్న వార్తలు వినడానికి వింతగా, చదవడానికి సరదాగా వుంటుంది. కానీ పిల్లల్ని కనడానికి తల్లి పడే అవస్థలు అన్నీ ఇన్నీ కాదు. ఒకే కాన్పులో మూడు లేదా అంతకన్నా ఎక్కువ మంది శిశువులు జన్మించడం 'టెస్ట్ ట్యూబ్ బేబీ' (ఐవిఎఫ్-ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్) పద్ధతిలోనే మాత్రం జరుగుతుంది. ఎక్కువ అండాలు విడుదలైనప్పుడు పిల్లలు పుడతారు. అంతేకాదు వీరంతా పూర్తిగా నెలలు నిండకుండా పుడతారు. వీరిని ప్రీ మెచ్యూర్ బేబీస్ అంటారు. ఐవిఎఫ్‌లోనే కాక కొంత మందికి రెండు నుంచి మూడు అండాలు విడుదలై ఇద్దరు, లేదా ముగ్గురు శిశువులు జన్మిస్తారు. ఇలా జన్మించిన శిశువులకు తదనంతర కాలంలో ఎన్నో రకాల సమస్యలొస్తాయి. నెలలు నిండకపోవడంతో గర్భంలో ఉన్నప్పుడు మెదడు సరిగా వృద్ధి చెందదు. దీని వల్ల మానసిక వైకల్యం కలిగే అవకాశాలున్నాయి. అవయవాలు సరిగా వృద్ధి చెందక పోవడంతో అంగవైకల్యం వస్తుంది. కంటికి సంబంధించిన సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీన్ని రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూర్ అంటారు. కాలేయం సరిగా పెరగకపోవడంతో కామెర్లు వస్తాయి. ఇంకో విషయం ఏంటంటే ఇలా పుట్టిన శిశువుల్లో శ్వాస సంబంధ సమస్యలూ ఏర్పడతాయి. అంతేకాదు చాలా మంది పిల్లలు మరణించే అవకాశాలున్నాయి. జన్యుసంబంధ లోపాలు తలెత్తే అవకాశముంది. బిడ్డకే కాదు తల్లికీ రక్తపోటు, మధుమేహం, గుర్రపువాతం వంటి సమస్యలొస్తాయి. హ్యూమన్ ఫెర్టిలైజేషన్ అండ్ ఎంబ్రియాలజీ అథారిటీ ప్రకారం తల్లిగర్భంలో ముగ్గురు శిశువులు పెరుగుతుంటే ఒక బిడ్డను రిడక్షన్ (చంపేయడం) చేస్తారు. ఇది 12 నుంచి 14 వారాల మధ్య చేస్తారు. ఎందుకంటే ఎక్కువ మంది శిశువులు జన్మిస్తే పైన చెప్పిన విధంగా బిడ్డకూ అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పిల్లల సంరక్షణా కష్టమవుతుంది. అయితే ఇలాంటి అథారిటీ మన దేశంలో లేదు. ఇలా నెలలు నిండకుండా జన్మించడం తల్లికీ, వైద్యునికి సంరక్షణ ఇబ్బందే కాక దేశానికి ఆర్థికపరమైన భారం. అందుకే ఒక ప్రసవంలో ఒక బిడ్డ జన్మించడం తల్లికీ, బిడ్డకూ ఆరోగ్యకరం. ఆ కుటుంబానికి శ్రేయస్కరం.

ప్రార్థన

టీచర్: శ్యామ్! నిజం చెప్పు. భోజనం చేయబోయే ముందు ప్రార్థన చేయవా నువ్వు?!

శ్యామ్: చేయను టీచర్. ఎందుకంటే మా అమ్మ చక్కగా వంట చేస్తుంది.

కష్టం

తండ్రి: ఏరా! నీకు ఏదైనా చెప్పాలంటే చాలా కష్టమంట కదా!

పిల్లవాడు: అందుకే కదా ఆమె మంచి టీచర్ కాదని చెప్పాను.

నీరు

టీచర్: నీటి రసాయన నామం ఏంటి?

విద్యార్థి : హెచ్ ఐ జె కె ఎల్ ఎం ఎన్ ఓ

టీచర్: నువ్వు దేని గురించి చెప్తున్నావ్‌రా!

విద్యార్థి: నిన్న మీరు అదే కదా టీచర్ అన్నారు హెచ్ టు ఓ అని.

నేస్తం

రాము: నేను ప్రతి రోజూ నిద్ర లేవగానే దేవుణ్ణి ఏం కోరుకుంటానో తెలుసా! ప్రతి ఒక్కరికి నీలాంటి స్నేహితుడు దొరకాలని వేడుకుంటా.

శ్యాము: ఓ...గాడ్! నేనొక్కణ్ణే బాధితుణ్ణి కావాలా!

విసిపి

రామారావ్: మా ఆవిడ పుట్టినరోజు సందర్భంగా విసిపి బహూకరించానోయ్ (చెప్పాడు గొప్పగా)

సుబ్బారావ్: విసిఆర్ ఇచ్చావా?

రామారావ్: కాదయ్యా...విసిపి ఇచ్చా.

సుబ్బారావ్: వెరీ చీప్ ప్రెజెంట్...(గొణిగాడు)

రామారావ్: ఏంటీ...ఏదో అంటున్నావ్?

సుబ్బారావ్: అబ్బే ఏంలేదు చాలా మంచి బహుమతి అంటున్నా.

మాట్లాడు?

ట్రైనీ: (కుక్కతో) ఆ..మాట్లాడు.

కుక్క: నేను నా లాయర్ లేకుండా మాట్లాడను.









మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం:9390044031



నిద్ర పట్టడానికి చిట్కా

నా వయస్సు 24 సంవత్సరాలు. నేను పిజి రెండవ సంవత్సరం చదువుతున్నాను. నేను చిన్నప్పటినుంచి బాగానే చదివాను. కానీ ఈ మధ్య చదవలేకపోతున్నాను. నా సమస్య ఏమిటంటే నిద్ర పట్టకపోవడం. నిద్రపోయేందుకు గల చిట్కాలు, ఎక్కువ సమయం చదివేందుకు సలహాలు సూచించగలరు.

శీను, రాజమండ్రి.

నేటి ఆధునిక కాలంలో ఈ సమస్య ప్రతి వ్యక్తిలోనూ కన్పిస్తూనే వుంది. ఒత్తిడితో కూడుకున్న జీవితం, టెన్షన్లు నిద్రను దూరం చేస్తున్నాయి. మానసిక ప్రశాంతత లేకపోవడం రేపు అనే పదం ఒక దుస్వప్నం కావడం, నిద్ర లేమికి పెద్ద పీట వేస్తున్నాయి. అనేక సమస్యలు, బాధ్యతలు, చేరుకోలేకపోతున్న గమ్యాలు, పెరిగిపోతున్న ధరలు సన్నగిల్లుతున్న జీవన ప్రమాణం, ఇలా అనేక అంశాలు నిద్రలేమికి కారణమవుతున్నాయి. ముందు మీరు నిద్రలేమికి కారణాలను పరిశీలించండి. అది మానసికమైనదో, శారీరకమైనదో తెలుసుకోండి. ఇటీవల జబ్బుపడినా... సక్రమమైన నిద్ర అలవాటు లేకపోయినా నిద్ర రాదు. బ్రీతింగ్, రిలాక్సేషన్ ఎక్సర్‌సైజులు, సైకోథెరపి, హిప్నో థెరపి చక్కగా ఉపయోగపడతాయి.

చక్కగా రాయాలంటే...

సార్! నేను ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాను. చేతిరాత బాగుండదు. నా సమస్యకు పరిష్కారం ఇవ్వండి.

బాలకృష్ణ-జగద్గిరిగుట్ట.

ప్రతిరోజు వర్క్ బుక్‌లో రెండుమూడు పేజీలు రాయడం ప్రాక్టీసు చేయండి. చేతిరాత మెరుగుపర్చుకోవటం కోసం ఈనాడు అనేక వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నారు. దీనికితోడు ఎన్.ఎల్.పి టెక్నిక్‌తో కొంత మేరకు ప్రయోజనం పొందవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మనసుపెట్టి సాధనచేస్తూ ఉంటే కొంతకాలంలోనే మార్పు వస్తుంది. వర్క్‌షాప్‌లకి ఎటెండ్ అయి రిలాక్సేషన్ టెక్నిక్స్‌ని పాటించండి. ఫలితముంటుంది.

చదువుమీద దృష్టి నిలవదే

నా వయస్సు 31 సంవత్సరాలు. జాబ్ చేస్తూ... సాయంకాలం ఇంటి దగ్గర ట్యూషన్ చెప్తూ... కుటుంబ భారాన్ని మోస్తున్నాను. నాకొచ్చే ఆదాయంతోనే మేమంతా అంటే ఇద్దరు చెల్లెళ్ళు, నేను, అమ్మ, నాన్న బతకాలి. గ్రూప్ టూ కి ప్రిపేర్ అవుదామంటే సమయం చాలడంలేదు. మంచి పుస్తకాలు కొనే పరిస్థితి లేదు. ఈ ఆలోచనల వల్ల అస్సలు చదువుపై ఏకాగ్రత పెట్టలేకపోతున్నాను. దయచేసి నా సమస్యకు ఏదో ఒక పరిష్కారం చూపిస్తారనే ఆశతో మీకు రాస్తున్నాను.

అనుపమ, కోదాడ.

ఈ సమాజంలో జన్మించిన ప్రతి వ్యక్తికి సమస్యలు వుంటూనే వుంటాయి. పరిస్థితులకు పెరిగిన పోటీ ప్రపంచానికి అనుకూలంగా ఆలోచనలు వుండాలి. బాధలోంచే పరిష్కారం పుడుతుంది. బాధ గురించి కాకుండా 'నేనింకా ఏం చేస్తే బాగుంటుంది' అనే ఆలోచనలను పెంచుకోండి. మీరు కోరుకున్న స్థాయికి చేరుకోవాలంటే ముందుగా మీలో వున్న బలహీనతలను గుర్తించి వాటిని

అధిగమించడానికి ప్రయత్నం చేయండి. సామాజిక ఆర్థిక రాజకీయ విషయాలపై అవగాహన పెంచుకోండి. ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకోండి. మిమ్మల్ని మీరు ఆత్మ పరిశీలన చేసుకొని మీ శక్తిని గుర్తించి బయటకు తీయండి. దృఢసంకల్పాన్ని పెంచుకోండి. ఎన్ని సమస్యలు ఉన్నా అధైర్యపడకుండా ప్రయత్నించండి. మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకోండి. చదవాలనే ఆలోచన వుంటే గ్రంథాలయానికి వెళ్ళయినా చదవచ్చు. పనిచేస్తూ చదివితేనే చదివిన విషయాలు బాగా గుర్తుంటాయి. ఒక ప్రణాళిక ప్రకారం మీ సమయాన్ని ఉపయోగించుకోండి. లక్ష్యాన్ని చిన్ని చిన్ని భాగాలుగా మార్చుకొని ముందుకు సాగితే విజయం సాధించటం సాధ్యమౌతుంది.

నిద్ర చాలట్లా!

నేను ఇంటర్ ఫస్టియర్ (ఎంపిసి) చదువుతున్నాను. పదవ తరగతిలో నేను 323 మార్కులు సాధించాను. అయితే నేను యావరేజ్ స్టూడెంట్‌ని. ఇంటర్‌లో 458 మార్కులు తెచ్చుకోవాలని రోజుకు 5 గంటలే నిద్రపోతున్నాను. దీనివల్ల క్లాసుకు వెళ్లి పాఠాలు వినలేకపోతున్నాను. క్లాసులో నిద్ర వస్తోంది. అసలు చదువుకొనే స్టూడెంట్ రోజుకు ఎన్ని గంటలు నిద్రపోవాలి. దీన్ని గురించి పరిష్కారం చెప్పండి.

సంపత్-జనగాం.

ప్రతి వ్యక్తి తన జీవితంలోంచి ఎక్కువ పొందడానికే ఆశిస్తాడు. తాము వుంటున్న స్థితిగతులనుంచి మెరుగైన జీవితాన్నే పొందాలని కాంక్షిస్తారు. కాబట్టి ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలనే ఆలోచన మంచిదే కానీ ఆహారం, నిద్ర సరిగా లేకపోతే చదవలేరు. ఏ పని చెయ్యలేరు. 6 నుంచి 8 గంటలు నిద్ర వుండేలా చూసుకోండి. అప్పుడు క్లాసులో నిద్ర రాదు. చక్కగా పాఠాలను వినగలుగుతారు. మార్కుల కోసం కాకుండా నాలెడ్జ్ పెంచుకోవడానికి చదవండి. చదవాలనే తపన, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యం, వేగంగా చదవడం రాయడం... ఇవే మార్కుల్ని ర్యాంకుల్ని నిర్ణయిస్తాయి. అందుకే వాటిని సమర్థవంతంగా నిర్వర్తించండి. సవాళ్లను ఎదుర్కొంటూ విజయాన్ని సాధించిన సంఘటనలను సదా మననం చేసుకోండి. ఆ అనుభవాలే మీలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి.



కథా నిలయం

జి.ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది,
9848994240

నా అప్పు తీర్చడే

ప్లీడర్ గార్కి నమస్కారం. నా సమస్యకు పరిష్కారం తెలుపగలరు. బాకీ కింద నాకు తెలిసిన వ్యక్తి చెక్కు ఇచ్చాడు. అది తీసుకుని బ్యాంకుకు వెళితే డబ్బుల్లేవు అంటున్నారు.ఇదేమని నేను ఆయనను నిలదీస్తే "నాకు ఇస్తామన్న వాళ్లు ఇవ్వలేదు. వాళ్లు నా అకౌంట్లో వేయగానే ఇస్తాను" అన్నారు. అలాగని రెండు నెలల నుండి తిప్పిస్తున్నారు. నేను కేసు వేయవచ్చా.

కృష్ణప్రసాద్, కొత్త వలస, విజయనగరం.

మీకు బేరర్ చెక్ ఇచ్చినట్లుగా ఉంది. మీరు ఆయన బ్యాంకుకు వెళ్లానన్నారు. అలా అయితే కేసు వేయడం కుదరదు. ఆ చెక్ మీ అకౌంట్‌లో వేసుకుని దానికి సంబంధించిన అమౌంట్ లేదని ధృవపత్రం వచ్చినట్లయితే నోటీసు పంపించి కేసు వేయవలసి ఉంటుంది. మీరు మీ చెక్‌ని మీ అకౌంట్‌లో వేసుకోండి. అప్పుడే కేసు వేయవచ్చు. బేరర్ చెక్‌తో కేసు వేయడం కుదరదు.

వివాదాస్పద భూమి అంటగడితే...

మా నాన్న, బాబాయి, వారి మిత్రులు కలిసి ఒక వ్యక్తి వద్ద 2 ఎకరాలు బేరం కుదుర్చుకున్నారు. ఎకరానికి కోటి రూపాయలకు గాను మొత్తం 50 లక్షల రూపాయలు అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది. మిగతా డబ్బులు ఇద్దామని వెళితే తీసుకోలేదు. మాకు తెలిసిందేమిటంటే ఆ భూమి తగాదాలో ఉందంట. అది దాచిపెట్టి మాకు అంటగట్టాలని చూశాడు. ముందుగా మేం తెలుసుకుని డబ్బులు వాపసు ఇవ్వమంటే ఇవ్వట్లేదు. మా డబ్బులతో ఆభూమిలో మడిగలు కట్టించుకున్నాడు. మేం పోలీసు కేసు పెడితే కోర్టుకెళ్లి బెయిల్ తెచ్చుకున్నాడు. మాకు న్యాయం జరగదా? మేం ఏంచేయాలో దయచేసి తెలుపగలరు. న్యాయం జరగకపోతే మా మూడు కుటుంబీకుల బతుకులు రోడ్డున పడతాయి. న్యాయం చేయగలరు.

నరేందర్ రెడ్డి, యంజాల్.

మీరు చెప్పిన విషయాలు పరిశీలించిన మీదట... మీవాళ్లు భూమి కొనాలనుకున్నారు కావున అది పూర్తిగా సివిల్ తగాదానే అవుతుంది. క్రిమినల్ చర్య వర్తించదు. తన భూమే అంటున్నారు కావున, తన భూమి తనే అమ్ముకోవడం తప్పు కాదు. మరియు అది ఆయన హక్కు భుక్తంలోనే ఉందని (మడిగలు కడుతున్నారన్నారు) అంటున్నారు కావున క్రిమినల్ కేసు వర్తించదు. తగాదాల్లో ఉందో లేదో తెలుసుకోవడానికి ముందే లాయర్ నోటీస్ ద్వారా ప్రకటన ఇప్పించి కొనుక్కోవలసిన బాధ్యత మీదే.

ఆ భూమి కావాలన్నా, మీ డబ్బులు కావాలన్నా మీరు సివిల్ దావా వేయవలసి ఉంటుంది. "స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్" ద్వారా మీరు సివిల్ కోర్టును ఆశ్రయించాలి. క్రిమినల్ కోర్టులో మీ విషయం తేలదు. మీకు న్యాయం జరగాలంటే సివిల్ దావా మాత్రమే వేయవలసి ఉంటుంది. మీకు న్యాయం జరుగుతుంది.

చేబదులు తిరిగి రాదా!

మాకు తెలిసిన వాళ్లవి పది లక్షల రూపాయలు పోయాయి. ఆపదలో ఉన్నారంటే వాళ్లకు బదులు ఇచ్చాం. ఎటువంటి పత్రాలు లేవు. ఇద్దరు మిత్రుల సమక్షంలో మాత్రమే ఇచ్చాం. వాళ్లను డబ్బులు ఇవ్వమంటే "అదుగో ఇస్తున్నాం, ఇదిగో ఇస్తున్నాం" అంటూ ఏళ్ల తరబడి తిప్పుతున్నారు. పెద్దలకు తెలియకుండానే మిత్రులుగానే ఇచ్చాం. దీనికి పరిష్కారం ఏమిటి? డబ్బులు వసూలయ్యే మార్గం తెలుపగలరు.

ఫణి, విజయవాడ.

మిత్రులైనా, కుటుంబ సభ్యులైనా ఇచ్చిపుచ్చుకునే లావాదేవీలలో ఖచ్చితమైన పత్రాలు, ఆధారాలు ఉంటేనే చట్టపరంగా వసూలు చేసుకునే వెసులుబాటు (దావా ద్వారా) వుంటుంది. ఎటువంటి పత్రాలు లేకుండా అంత అధిక మొత్తం వసూలు చేసుకోవడమంటే కొంచెం కష్టం. తగిన ఆధారాలు లేకపోతే కోర్టువారు మీ వాదన నమ్మకపోవచ్చు. మిత్రులే అంటున్నారు కావున ఇచ్చినప్పుడు ఇద్దరు కానీ ప్రస్తుతం కాగితాలు, పత్రాలు రాయించుకోమని చెప్పండి. పత్రాలంటూ ఉంటే ఇంకొద్ది రోజులకయినా డబ్బులు రాబట్టవచ్చు. పత్రాలు లేంది రాబట్టుకోవడం కోర్టు పరంగా కష్టమవుతుంది.

పోరంబోకు స్థలం కలుపుకోవచ్చా?

మా ఇంటి వెనుక 100 గజాల పోరంబోకు స్థలం ఉంది. అలాంటి భూమి మా ఇంటికి కలుస్తుంది కావున మాకివ్వమని మేము అర్జీ పెట్టుకున్నాం. మా తమ్ముడు సైనికోద్యోగిగా చనిపోయాడు. మా అమ్మగారు అది అప్లై చేశారు. కానీ ఓ రాజకీయవేత్త దీనిని కబ్జా చేశాడు. దాంతో కలెక్టర్ ఆఫీసువాళ్లు "మీకెలా ఇస్తాం. అది వేరే వాళ్ల ఆధీనంలో ఉంది" అంటూ తాత్సారం చేస్తున్నారు. అలాంటి భూమిని మేం పొందలేమా? మాకివ్వరా? తెలుపగలరు.

శివరాం రెడ్డి, నంబూరు, గుంటూరు జిల్లా.

అది ప్రభుత్వ భూమి అయితే మాత్రం మీరు ఖచ్చితంగా పొందగల్గుతారు. సైనిక ఉద్యోగికి లేదా చనిపోయిన వారి కుటుంబానికి సాగు పొలం, భూమి అయితే 5 ఎకరాల వరకూ, ఇంటి జాగా అయితే 500 గజాల వరకూ ఇవ్వవచ్చు. రాజకీయ నాయకుడు కబ్జా చేసినా కూడా అతడి నుండి ప్రభుత్వం తీసుకుని మీకు ఇవ్వవచ్చు. మీరు కలెక్టర్ గారిని కలిసి వ్యక్తిగతంగా విన్నవించండి. అలా కానట్లయితే, స్పందన లేకపోతే మీరు హైకోర్టులో కేసు వేసి చర్యలు తీసుకోవచ్చు (రాజకీయ నాయకుడు పొలాలున్నవాడైతే అతడు ఆ భూమికి అనర్హుడవుతాడు). కాబట్టి మీరు కోరుకోవడంలో తప్పులేదు. ప్రయత్నించండి.

బాల వికాసం

పరీక్షల కాలమ్

సక్సెస్ సూత్రాలు

పరీక్షల సీజన్ దగ్గరకొచ్చేసింది. ఇటు తల్లిదండ్రుల్లోను అటు పిల్లల్లోను ఇప్పటినుంచే కంగారు మొదలవుతుంది. చిన్నారులు పరీక్షల్లో బాగా రాయగలరో లేదోనని తల్లిదండ్రులు... తాము చదివినవి వస్తాయో రావోనని పిల్లలు ఆందోళన చెందడం సహజం. అయినా ఇంకా బోలెడంత సమయం వుంది కాబట్టి టెన్షన్ పడాల్సిన పనేలేదు. కూల్‌గా వుండొచ్చు. ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక వేసుకొని ఆత్మవిశ్వాసంతో చదువుకుంటే టెన్షన్ పటాపంచలు అయిపోతుంది. విజయం సొంతమవుతుంది. మరి సక్సెస్ సూత్రాలేంటో చూద్దామా!

- అల కొమ్మాలపాటి

ఇవాళే మొదలెట్టండి

పరీక్షలకు సిద్ధం కావడానికి ఇంతకంటే మంచి ముహూర్తం మరొకటి లేదు. ఇవాళే మొదలెడితే మంచిది. అంతేకాకుండా 'రేపు', 'గంట తర్వాత', 'ఆ...తర్వాత చూద్దాంలే' వంటి వాయిదాలు అసలే వద్దు. ప్రముఖ కవి కబీర్ చెప్పినట్టు రేపు అనుకున్న పని ఇవాళ చేద్దాం. ఇవాళ అనుకున్న పనిని ఇప్పుడే చేద్దాం. పైగా ఇప్పటి వరకు సమయం అంతా వృధా అయిపోయిందని బాధపడనక్కర్లేదు. అదేసమయంలో కరిగిపోయిన కాలం తిరిగి రాదని తెలుసుకోవాలి.

టైమ్ టేబుల్ తప్పనిసరి

సమయం వృధా కాకుండా వుండాలంటే... రోజు మొత్తానికి ఒక టైమ్ టేబుల్ వేసుకోవాలి. ఏ సమయంలో ఏం చేయాలి? ఏ సబ్జెక్ట్ ఎప్పుడు చదువుకోవాలి? మనం ఏ సబ్జెక్టులో వెనుకబడి వున్నాం. ఎందులో మెరుగ్గా వున్నాం. దేనికి ఎక్కువ సమయం కేటాయించాలి? దేని మీద మరింత శ్రద్ధ పెట్టాలి? ఏ టైమ్‌లో స్కూల్లో వుంటాం? ఏ టైమ్‌లో ట్యూషన్ కెళుతున్నాం? వంటి విషయాలన్నీ ఓసారి పేపర్ మీద పెట్టాలి. దాని ప్రకారం టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలి. అయితే ఇందులో కొంత సమయం విరామానికి, విశ్రాంతికి కూడా కేటాయించాలని మరువకూడదు.

ఏ రోజు లక్ష్యం ఆ రోజుదే

ఎంత తెలివిగలవారైనా సరే సరిగ్గా పరీక్షల ముందు రోజే సిలబస్ మొత్తం చదివేయలేరు. లక్ష్యం చేరుకోవాలంటే తగినంత శ్రద్ధ వుండాలి. క్రమం తప్పని సాధన కావాలి. చక్కని పునశ్చరణ అవశ్యం. రోజు మొత్తం మీద ఎంత చదవగలరనేది ఎవరికి వారికే బాగా తెలుస్తుంది. దాని ప్రకారమే మన దైనందిన లక్ష్యాలుండాలి. ఉదాహరణకు రోజుకు రెండు పాఠాలు మాత్రమే చదవగలరనుకోండి! బలవంతాన మూడు పాఠాలు చదవాలనుకోకూడదు. దాని వల్ల అవి మన మస్తిష్కంలో పూర్తి స్థాయిలో నమోదు కావు. ఒకేసారి పెద్ద పెద్ద లక్ష్యాలు పెట్టుకోకుండా కొంచెం కొంచెంగా మొదలెడదాం. క్రమేణా లక్ష్యాలను పెంచుకుందాం. అంటే మనం చదవాల్సిన పాఠాల సంఖ్యను పెంచుకుందాం.

చక్కటి ప్లాన్

ముందు చెప్పుకున్నట్టు పరీక్షలకు సిద్ధం కావడానికి చక్కటి ప్లాన్ చేసుకోవాలి. అందుకు గాను బాగా వచ్చిన పాఠాలను, విభాగాలను పేపర్ మీద రాసుకోవాలి. అలాంటివాటికి సంబంధించి పెద్దగా సమయం కేటాయించాల్సిన అవసరం వుండదు. ఒకసారి చదివితే చాలు. అయితే అస్సలు రాని సబ్జెక్టులకు ఎంత సమయం వెచ్చించాలో ఒక అంచనా వేసుకోవాలి. పైగా అలాంటి సబ్జెక్టులు ఎన్నో కూడా రాసుకోవాలి. ఉదాహరణకు కష్టమైన సబ్జెక్టులు మూడో నాలుగో వున్నాయనుకోండి....రోజు మొత్తం మీద అందుకోసం ఎన్ని గంటలు కేటాయించగలరో కూడా అనుకోవాలి.

పైగా నోట్స్ చదివేటప్పుడు ముఖ్యమైన పాయింట్ల కింద గీత గీసుకోవాలి. కావాలంటే వీటిని సంక్షిప్తంగా నోట్స కింది భాగంలో రాసుకోవచ్చు. దీనివల్ల పునశ్చరణ

కథా నిలయం

సమయంలో పాయింట్లను సులభంగా గుర్తించుకోవచ్చు.

అంతేకాకుండా రోజంతా ఒకే సబ్జెక్టు చదవకూడదు. ఉదాహరణకు రెండు గంటలపాటు సైన్స్ చదివితే... ఓ గంట ఇంగ్లీషు చదువుకోవచ్చు. దీనివల్ల బోర్ కొట్టదు. కొంచెం విభిన్నంగా, కొత్త విషయం చదువుతున్నామన్న భావం కలుగుతుంది.

జ్ఞాపకశక్తికి చిట్కాలు

కొన్ని యూనిట్లు పూర్తిగా చదవాల్సి వచ్చిందనుకోండి. కూర్చున్న దగ్గర నుంచి కదలకుండా మొత్తంగా ఒకేసారి చదివేయకండి. వాటిని కొన్ని చిన్న భాగాలుగా విభజించుకోండి. ఇలా గుర్తుంచుకోవడం సులభం.

నిద్రపోయే ముందరి గంటను మీకు పూర్తిగా రాని సబ్జెక్టుకు కేటాయించండి. అయితే మీకు ఆ యూనిట్ బాగా అర్థమైనప్పటికి ...బాగా రాయగలను అన్న విశ్వాసం లేని సబ్జెక్టును ఎంపిక చేసుకోండి. దాన్ని ఆ

గంటసేపు చదివి నిద్రపోండి. మరలా తెల్లారి లేచాక మళ్లీ అదే సబ్జెక్టును, యూనిట్‌ను తీసి పునశ్చరణ చేసుకోండి. అదే ఎక్కువ సమయం వున్నట్టయితే పుస్తకం/నోట్సు చూడకుండా ఆ జవాబులను చూడకుండా రాయండి.

పాత ప్రశ్నాపత్రాలు తీసుకొని చదవడం, వాటిని చూడకుండా రాయడం కూడా బాగా ఉపయోగపడుతుంది.

అయితే పరీక్షల సమయంలో మాత్రం జ్ఞాపకశక్తిని పరీక్షించుకోకండి. కొంతమంది తమకు వచ్చిన వ్యాసాలను, జవాబులను గుర్తుకు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే అందులో ఏవైనా జ్ఞాపకం రాకపోతే ఒక విధమైన టెన్షన్‌కు గురవుతారు. కంగారుపడతారు. అందుకే పరీక్షకు వెళ్లబోయే ముందర అలాంటి ప్రయోగాలు చేయకూడదు. ప్రశ్నాపత్రం చూడగానే వాటి జవాబులు గుర్తుకు వచ్చేస్తాయన్న ఆత్మవిశ్వాసంతో పరీక్షహాల్లోకి నడవాలి.

బ్రేక్ కావాలి

పుస్తకం పట్టుకుని కూర్చుంటే ఇంక అంతే వుండిపోకూడదు. అలా సుదీర్ఘసమయం కూర్చుండిపోతే బోర్ వచ్చేస్తుంది. మన మెదడు కూడా పాఠాలను గుర్తుంచుకోవడంలో బద్ధకం కనబరుస్తుంది. మొండికేసినా ఆశ్చర్యం లేదు. పైగా 45 నిముషాలకంటే ఎక్కువ సేపు మనం ఒకే విషయాన్ని ఏకాగ్రతతో చదవలేం. అయితే ఆ 45 నిముషాలపాటు మాత్రం నిజాయితీగా చదవాలి. మిమ్మల్ని మీరు మోసం చేసుకోకుండా చదవాలి. బ్రేక్ తీసుకుంటూ చదువుకుంటే ఎక్కువ సమయాన్ని శ్రద్ధగా చదవగలం. బ్రేక్ సమయంలో పెరట్లో అటూ ఇటూ నడవడం, సంగీతం వినడం, పెంపుడు జంతువులతో ఆడుకోవడం వంటివి చేయొచ్చు. లేదా కళ్లు మూసుకొని కూర్చుని గాలి పీల్చడం వదలడం మీద మనసు కేంద్రీకరిస్తే మంచిది.

సరైన ఆహారం

పరీక్షలకు చదువుకునేవారు ఎక్కువగా తిండి గురించి పట్టించుకోరు. దాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. అంతేకాకుండా ఎక్కువమంది పిల్లలు తిండి తింటూ కూర్చుంటే సమయం వృథా అవుతుందని కూడా అనుకుంటారు. అయితే దీనికి భిన్నంగా ఆలోచించేవారూ వుంటారు. పుస్తకం దగ్గరకు వెళ్లకుండా వుండడానికి అదేపనిగా తింటూనే వుంటారు కొందరు. మరి తినడానికే సమయం సరిపోతే ఇంక చదివేదెప్పుడు?! అయితే ఈ రెండు పద్ధతులూ మంచివి కావు! ప్రమాదకరమైనవే. సరైన పద్ధతిలో ఆహారం తీసుకోవడం అనేది

అవశ్యం. ఇది మీ చదువు మీద, అనంతర ఫలితాల మీద కూడా ప్రభావం చూపిస్తుంది. చక్కటి ఆహారం తీసుకున్న వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదివిన దాన్ని బాగా గుర్తుంచుకుంటుంది. పీచు పదార్థం, తాజా పళ్లు, కూరగాయలు, పాలు మన ఆహారంలో ఎక్కువగా వుండేలా చూసుకోవాలి. చాక్‌లెట్లు, చిప్స్, తీపి-కొవ్వు ఎక్కువగా వున్న పదార్థాలు బద్ధకాన్ని కలిగిస్తాయి. మసాలాలు అధికంగా వున్న పదార్థాల వల్ల కూడా డిమ్‌గా అనిపిస్తుంది.

ఏమేం తినాలి?

తాజా పళ్లు తినాలి. విటమిన్ సి అవసరాలను తీర్చే బత్తాయిలు, కమలాపళ్లు మన ఆహారంలో తప్పనిసరిగా ఉండాలి. నిమ్మ రసం తీసుకోవాలి. ఉడికించిన కోడిగుడ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. మధ్య మధ్యలో నానబెట్టిన శనగలు, వేరుశనగపప్పు, బఠాణీలు తీసుకోవచ్చు. ఫ్రూట్ సలాడ్ తీసుకోవచ్చు. రాత్రిపూట భోజనం త్వరగా చేయాలి. ఆ తర్వాత కూడా చదువుకోవాలంటే ఓ గ్లాసు పాలు తాగి కొనసాగించవచ్చు.

ఆల్ ది బెస్ట్!



కథ

గుక్కెడు నీళ్లు

> వాడిని నాలుగు సార్లు మనమంతా గెలిపించుకున్నాం. వాడు అనాలుగుసార్లు ఇదిగో అదిగో నీటి సమస్య తీరుస్తాను అని ఇరవైఏళ్లు చెప్పాడు. వాడు ఏమి చేయలేదు. అప్పుడు నేను ఇదే నీటి సమస్యను ప్రజలకు చెప్పి మణియ్య మీద పోటీచేసి గెలిచాను. నేను ఎన్నిసార్లు బావులు తవ్వాలనుకున్నా వాడు సాగనీయలేదు. నేను నీలా చదువుకోలేదు. నాకు తెలియక ఏదో చోట తవ్వకాలుచేస్తే రాయిపడిపోయి పనికి అడ్డం అయ్యేది. ఇలా నాపదవి కాలంలో రెండుసార్లు తవ్వి విఫలం అయ్యాను.

- వై.సుధా

పంచాయితీ ఎన్నికలు ముగిశాయి. ఇక ఓట్ల లెక్కింపు సాయంత్రం అయిపోతుంది.ఎవరు గెలిచారో తేలిపోతుంది. రెండు వారాలుగా రెండు గ్రామాలు ఎన్నికల వాడివేడితో అట్టుడికిపోయాయి. ఇరుపక్షాల అభ్యర్థులు ప్రతి గడపకు పదిపదిహేను సార్లు ఎక్కి తొక్కేశారు. అయితే, సర్పంచ్‌గా చేస్తున్న భూషయ్యకు ఉన్నదంతా మంచి పేరే. అంతకు ముందున్న సర్పంచ్ మణియ్యను నాలుగుసార్లు గెలిపించి అతడిని కాదని పెద్దమెజార్టీ ఇచ్చి మరీ భూషయ్యను గెలిపించారు.ఆపంచాయితీకి ఇంతవరకు ఇద్దరు సర్పంచులు ఏలారు. ఇద్దరిలో ఎవరూ కూడా ఆపంచాయితీని పీడించే నీటి ఎద్దడిని తీర్చలేకపోయారు. ఇప్పుడు చదువుకున్న కుర్రాడు రైతుకూలీబిడ్డ పెళ్లికాని రాంబాబు పోటీబరిలో ఉన్నాడు. అతడి వెనుక పోటీలో లేని మణియ్య అతడి డబ్బు, మనుష్యులు పెద్ద సపోర్టు ఇస్తూ ఎలక్షన్‌ను ఖరీదైనదిగా తీర్చి దిద్దారు. ఎన్నడూ లేనిది ఓటర్‌కు ఇంత ధర అని కూడా చెల్లించారు. వలసపోయిన రైతుకూలీలను సుదూరాల నుంచి వెనక్కి పిలిపించి వారికి దారిఖర్చులతోబాటు ఇవ్వవల్సిన ఓటురేటుకూడా ముట్ట చెప్పారు. మరి మణియ్య మనుష్యులు చెల్లిస్తున్నారని భూషయ్య తనకున్న కొద్దిపాటిపొలం అమ్ముకుని పంచాడు.తాను సర్పంచ్‌గా సేవలు చేశాడు.తప్పితే ఎందులో తినేయలేదు నొక్కేయలేదు. ఆవిషయాలు పంచాయితీలో ఉన్నవారందరికి తెలుసు. అయినా ఏఒక్కరూ డబ్బు పంచుతుంటే చేయి చాపారే తప్ప వద్దని చెప్పలేదు. జనాల తీరుకు భూషయ్య చాలా బాధపడినా తప్పదు. చూస్తుండగా ఆపదవి వదులుకోలేకపోయాడు.

ఆసాయంత్రం ఓట్ల లెక్కింపు జరిగింది. డబ్బు, మద్యం మంచి మెజారిటీతో గెలుచుకున్నాయి. యువకుడు రాంబాబు గెలిచాడు. ఎన్నో ఆశయాలతో వచ్చి సర్పంచుగా పోటీచేసిన రాంబాబుకు వెన్నుదన్నుగా నిలబడిన మణియ్య కారణంగా రాంబాబు ఒక్కరూపాయి పెట్టకుండానే గెలుచుకున్నాడు. మణియ్య మూడులక్షల వరకు ఖర్చుచేశాడు. రాంబాబు తనాశయాలను వదిలి మణియ్యకు తల వంచి నమస్కరించాడు.భుజం తట్టి "నన్ను నమ్ముకున్నావు. ఎంతో మంచి పేరున్న భూషయ్యను గెలుచుకోగలిగావు.నీవు సర్పంచుగా నీవంతు అందరికి తలలో నాలుకలా సాగిపో!" చెప్పి ఆశీర్వదించాడు.

అక్కడే ఉన్న ఒకవృద్ధ మహిళ ముందుకు వచ్చి "నాయనా రాంబాబు నేను ఖాళీ బిందెతో ఈగ్రామం నుంచి నాలుగు కిలోమీటర్లున్న నదితీరానికిపోయి అక్కడ చెలమలలో నీటిని చేదుకుని తెచ్చుకునేదాన్ని. నాతోబాటు ఇక్కడ ఆడాళ్లంతా వచ్చేవారు. ఇది ప్రతిఏటా వేసవిలో ఈపల్లెలలో ఉన్న ఆడవారికి పెద్దశిక్షగా కొన్నేళ్లుగా సాగుతోంది. ఈ మణియ్య సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఇక్కడ నాలుగైదు పెద్ద బావులు తవ్విస్తానని చెప్పాడు. నాలుగుసార్లు అదేమాట చెప్పి గెలుచుకున్నాడు.కానీ, బావి తవ్విన పాపానపోలేదు. రెండు గ్రామాలవారు నీళ్లకోసం చాలా ఏళ్లుగా పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. ఈభూషయ్య నీటిఎద్దడిని దృష్టిలో పెట్టుకుని బావులు తవ్వుతానని చెప్పాడు. అప్పుడు తప్పకుండా ఆపని చేస్తాడని పెద్దఆశతో ఇతన్ని గెలిపించుకున్నాం.అయితే ఒకపెద్దబావిని తవ్వాడు.అదేం పాపమోకానీ దానిలో చప్పటి నీళ్లు ఊరాయి. పైగా ఆబావి దోషం వలన ఊళ్లో అందరికి ఏవేవో రోగాలు రావడంతో అంతా అనుకుని కప్పెట్టాం. ఇప్పుడు నువ్వు రైతుబిడ్డవు. నీతల్లి, నీచెల్లి మాతో కడవలు పట్టుకుని నదీతీరానికి వస్తూనే ఉన్నారు. నువ్వు రెండు బావులు తవ్వి పుణ్యం కట్టుకో!" అని రాంబాబు తల నిమిరింది. రాంబాబు అక్కడ గుమిగూడిన గ్రామీణులందరికి చెప్పాడు. "ఇది వర్షాకాలం. వేసవినాటికి తప్పకుండా ఒకటికాదు రెండుకాదు ఏకంగా మూడుపెద్దబావులను తవ్వించి నీటికరువు, ఎద్దడి లేకుండా చేస్తాను. మన పంచాయితీకి చెందిన రెండు గ్రామాల నుంచి ఒక్క మహిళ కూడా కడవలతో మైళ్లకొద్ది నడిచే పని లేకుండా చేస్తాను.నాకు ఈపదవి ముఖ్యం కాదు. నన్ను నమ్మండి" అని పంచాయితీ రచ్చబండ వద్ద అందరికి మాటిచ్చాడు. పక్కనేఉన్న మణియ్య పెద్దగా చప్పట్లుకొట్టి రాంబాబును అభినందించాడు.

"ఈ మణియ్య ఒకప్పుడు బావులు తవ్వుతానని చెప్పి ఎందుకు తవ్వించలేకపోయాడో మీకు తెలుసు. నేను నాలుగైదుసార్లు నాప్రయత్నంలో నేను ఉండేవాడిని కానీ, ఏమిలాభం?ఇక్కడ నేలలోకి కొంత మేరకు తవ్వేసరికి అక్కడ రాయిపడి పనికి అడ్డంకి అయ్యేది.మా లాంటి పెద్దింటోళ్ల నూతులు కూడా కొండరాళ్లుపడినా ఏదో మావరకు సరిపడా నీళ్లు ఊరుతున్నాయి. ఇక చెరువు వేసవికి ముందే ఎండిపోయేది. దాన్ని ఎన్నిమారులో లోతు చేయించేవాడిని. ఏది ఏమయినా బావులు తవ్వించలేకపోయాననే అపవాదు మూటకట్టుకున్నాను. రాంబాబుకు ఈఎన్నికలలో నావంతు సాయపడి గెలిపించుకుని వచ్చాను. గెలిచిన రాంబాబు మూడుబావులు తవ్వుతానని వాగ్దానం చేశాడు. అందులో ఒక బావి ఖర్చు మొత్తం నేనే భరిస్తాను" జనాల హర్షధ్వనాలు మధ్య ప్రకటించాడు.

* * *

రథసప్తమీ అయిపోయింది. వేసవి రానే వచ్చింది.రెండు గ్రామాల్లో ఉన్న రెండు చెరువులు ఎండిపోయి పశువులు తాగేందుకన్నట్టు అడుగంటాయి. ఇక బావులు వేకువజామున వచ్చి చేదుకున్న వారికి మాత్రమే దక్కేవి. ఆతర్వాత వచ్చిన వారికి చుక్క కూడా ఇవ్వలేమన్నట్టుగా అడుగుమడుగుగా మిగిలాయి.

రాంబాబు రెండుగ్రామాలలో ఎక్కడ బావులు తవ్వాలనుకుంటున్నాడో అక్కడ లోతుగా మట్టిని సేకరించి పరిశోధనలు చేయించి ఎక్కడ నీరు

పడుతుందో తెలుసుకుని మణియ్యను కలిశాడు.

"అయ్యా పంచాయితీ నిధులు అంతంతమాత్రంగా ఉన్నాయి. ఎమ్.ఎల్.ఏ. నిధులు రెండులక్షలు తీసుకుని వచ్చాను. మీరు మూడో బావికి లక్ష చెల్లిస్తామన్నారు. దయచేసి ఇప్పిస్తే ఒకేసారి మూడు తవ్వకాలు అయిపోతాయి."

మణియ్య సన్నగా నవ్వాడు."రాంబాబూ! ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నావంటే నాకెంతో ఆనందంగా ఉంది. నీకు తన నియోజకవర్గ నిధులు ఇచ్చిన ఎమ్.ఎల్.ఏ.ని తీసుకుని వచ్చి ఆయనతో భూమిపూజ చేయించాలి. అవేవి లేకుండా నువ్వు నేను చేస్తే కాదు. ముందాపని చూడు" చెప్పి పంపాడు.

ఎమ్.ఎల్.ఏ.గోపాలరావు కోసం నెలరోజులు తిరిగి చివరికి ఆయన ఇంట్లో కలిశాడు రాంబాబు.

"అయ్యా తమకోసం నాలుగైదుసార్లు వచ్చాను. మీరు ఈమధ్య తెల్లవారుజామున నియోజకవర్గంలో ఏదో ఒక మండలంలోకి వెడుతున్నారు. ఈరోజు కలుసుకున్నాను. మా మణియ్య గారు మీచే మానూతుల భూమి పూజ చేయించమన్నారు" అని కోరాడు.

"నాకు ఇలాంటి భూమిపూజలు చేసే ఓపిక లేదు. మీరే చేసుకోండి. నూతుల పని పూర్తయ్యాక వస్తాను. నన్ను ఇబ్బంది పెట్టకు" చెప్పేసి మరోపనిలో పడ్డాడు.

ఎంతచెప్పినా ఎమ్.ఎల్.ఏ ససేమిరా అనేశాడు. రాంబాబు వెంటనే తనకు పెద్దదిక్కులాంటి మణియ్యకు ఫోన్‌చేసి విషయం చెప్పాడు. ఎమ్.ఎల్.ఏకి ఇవ్వమని అటునుంచి మణియ్య ఆదేశించాడు.

రాంబాబు అందించాడు.ఎమ్.ఎల్.ఏ తో మణియ్య చాలాసేపు ఫోన్‌లో మాట్లాడాడు. వెంటనే ఎమ్.ఎల్.ఏ. రాంబాబు భుజంతట్టి "నీవు ఒకపని చేయ్. నేను వచ్చేనెలలో నీపని పెట్టుకుని వస్తాను. అంత వరకు వేచిఉండాల్సిందే.అప్పటికి వేసవికి మనం మీఊరివారికి నీళ్ల అందించినవాళ్లమవుతాం" చెప్పి పంపేశాడు.

రాంబాబు ఈవిషయం గ్రామంలోనివారికి తెలిపాడు. అంతా సంతోషించారు.మూడులక్షలతో మూడుపెద్దబావులు వస్తున్నందుకు చాలా ఆనందించారు. అనుకున్నట్టు నెల గడిచిపోయింది.ఎమ్ఎల్ఏ కి ఏదో పనిపడి ఆనెలంతా రాజధానిలో ఉండిపోయాడు. ఫోన్‌చేస్తే ఎవరికో బావులేదు అపనిమీద ఉండిపోయారు అని జవాబు వచ్చింది.మరో నెల వాయిదా పడింది.అప్పటికే వేసవి ప్రతాపం ఊరంతా అలుముకుంది. నీటిఎద్దడి ఆరంభమైంది. ఆడవాళ్లు కడవలతో తెల్లవారుజామున నదీ తీరానికి వెళ్లిరావడం మొదలయ్యింది.

మరోవైపు ఎమ్ఎల్ఏ నిధులతో నిర్మితమయ్యే బావులకు మండల ఇంజనీర్ చేయి చాపి ఎవరికి ఎంతివ్వాలో తెలియచేశాడు. దాంతో రాంబాబు అవాక్కయ్యాడు. లక్షతో ఒక బావి అనుకున్నాడు. ఇప్పుడు పర్సంటేజీలు తీసేస్తే ఒక్కొబావి అరవైవేలుతో చేయాలి. ఇదే విషయం మణియ్యకు చెబితే "ఇదేం పెద్ద విషయం కాదు.అయినా నీవు ఏదైనా మన ఎమ్.ఎల్.ఏకి చెవిలో వేస్తుండు. లేకుంటే బావుం డదు". అని సలహా ఇచ్చాడు.

రాంబాబుకు ఒకవైపు మూడుబావులు తవ్వించడం పెద్ద యమగండంగా మారిపోయింది. మరోవైపు కళ్లముందే గ్రామమహిళలు కడవలతో బారులుతీరి నదివైపు సాగుతుంటే తట్టుకోలేకపోయాడు. ఎమ్.ఎల్.ఏ.కి ఫోన్‌లో విషయం చెప్పాడు.

అటునుంచి ఎమ్.ఎల్.ఏ ఒంటికాలిమీద లేచాడు. "నీకు ఆరోజు చెప్పాను. అనవసరంగా మణియ్యను ఫోన్‌లో కలిపించి మాట్లాడించావు. ముందు నీవే పూజలు చేసేసి ఎక్కువమంది కూలీలు పెట్టించి తవ్వించేయ్. పదిరోజుల్లో నీళ్లు అందించు" చెప్పి ఫోన్‌పెట్టేశాడు.

మణియ్య భార్యతో తీర్థయాత్రలకు పోయాడు. రాంబాబుకు కాళ్లు చేతులు ఆడలేదు. వెంటనే ఊళ్లో కొంత మందితో మాట్లాడి మూడుచోట్ల బావులు తవ్వకాలకు పూజలు చేశాడు.తొలిబావి యుద్ధ ప్రాతిపదికపై తవ్వించాడు.పెద్దగొయ్యి అందులో ఒకపాడిగేదె పడిపోయింది. అందులో ఊరిననీళ్లలో అది చచ్చిపోయి తేలిపోయింది. దాంతో గేదె యజమాని లబోదిబోమని "పాతికవేలరూపాయల గేదెను పొట్టను పెట్టుకున్నారు. నేనెలా బ్రతికేది" అని పంచాయితీ పెట్టాడు.ఈలోగా మరో ప్రచారం ఊపందుకుంది.

బావి తవ్వకాలు చేసే మూడు చోట్లు దిశలు బాలేవు. ఎవరూ ఆదిశల్లో తవ్వరుగాక తవ్వరు. తవ్విన మరుసటిరోజు ఒక మూగజీవం బలైపోయింది. ఆనీళ్లు దోషమయిపోయాయి. వాటిని ఎవరు తాగినా చీడపీడలు పట్టుకుని చచ్చిపోతారు అని చెప్పుకోసాగారు.

చివరకి ఊరంతా "గేదె యజమానికి చచ్చిన గేదె సొమ్ము పంచాయితీయే పెట్టుకోవాలి. లేకుంటే కాదని" మొండికెత్తారు. కొందరు "మూడుబావులకోసం ఉన్న మూడులక్షల్లో తీసి జమచేస్తేపోలా" అని ఉచితసలహా ఒకటి ఇచ్చారు. రాంబాబు ఊరంతా కోరితే తప్పేదేమి లేదు అని ఇస్తాను అని ఒప్పుకున్నాడు.

ఇక ఊరిలో బావులు అనుకున్నచోటుల్లో తవ్వకాలకు కూడా గ్రామీణులు అడ్డు తగిలి వేరేచోట్లు నిర్ణయించడానికి ఊరిలో భూతవైద్యులను సంప్రదించమని కోరారు. రాంబాబు ఊరందరిది ఒక మాట ఉలిపికట్టెదోమాటలా ఉండకూడదు అని తనకు భూతవైద్యుల మీద నమ్మకం లేకపోయినా వారిని పిలిచి అడిగాడు. వారు "మూడు బావులు అనర్థం. రెండు చాలు. ఒకటి శ్మశానానికి పోయేదారిలో మరొకటి ఊరికి ముఖద్వారం వద్ద అయితే ఎలాంటి దోషాలుండవు" అని చెప్పిపోయారు.

తీర్థయాత్రలకు వెళ్లిన మణియ్య వచ్చేసరికి మూడువారాలు పట్టింది. అతడు విషయం విని "మనం అనుకున్నట్లు మూడు బావులు తవ్వితీరాల్సిందే. ముందు అనుకున్నచోట తవ్విద్దాం. అలాగైతేనే నేను ఇస్తానన్న బావి ఖర్చు లక్ష ఇస్తాను. లేకుంటే ఇవ్వను" అని మొండికెత్తాడు.

రాంబాబుకు మతిపోయినట్టు అయ్యింది. మణియ్య మాటకే మొగ్గి తాను అనుకున్నట్టే యుద్ధ ప్రాతిపదికపై తవ్వించాడు. తాగునీళ్లు పడ్డాయి. దాంతో రాంబాబు ఊరందరికి కబుర్లు పంపాడు. ఒక్కరూ రాలేరి. కొత్తబావిలో రెండు జెముడు కాకులు చచ్చిపోయి తేలాయి. దాంతో ఊరంతా రకరకాల పుకార్లు విన్పించాయి. ఆబావి నిర్మాణం పూర్తి అయినా ఒక్కరూ అటువైపు తొంగిచూడలేదు. రాంబాబు అందరికి పేరుపేరున పిలిచినా 'అది దోషపూరితమైనది. అందులో ఒకచుక్కనీటికి ఆశించం' అని ముఖంమీద చెప్పేశారు. తెల్లవారు జామున ఊరిఆడాళ్లంతా కాళ్లీడ్చుకుని నదీతీరానికి సాగిపోతుంటే కొత్తసర్పంచు రాంబాబుకు దుఃఖమాగలేదు. తనకు ముందు చేసిన సర్పంచు భూషయ్య ఇంటికి వెళ్లాడు.

"ఏరా రాంబాబు నీవు చెప్పినట్టుగానే బావి తవ్వించావట. మంచినీళ్లు పడ్డాయని తెలిసింది."

"ఇవన్నీ తెలిసినవాడివి ఆనూతికి ఒక్కరు రాకుండా నీళ్లు తోడుకుని వాడుకోకుండా ఉన్నారని వినలేదా?" దిగులుగానే అడిగాడు రాంబాబు.

"వారు రారు.వారికి మైళ్లకొద్ది నడిచేరాత వారి నుదుట ఉంటే వారు కొత్తబావి నీళ్లు ఎందుకు తాగుతారు? ఇదంతా మణియ్య పనేరా! నువ్వు నేను ఒక కులంవాళ్లం. మణియ్య వేరే కులంవాడు. వాడిని నాలుగు సార్లు మనమంతా గెలిపించుకున్నాం. వాడు ఆనాలుగుసార్లు ఇదిగో అదిగో నీటి సమస్య తీరుస్తాను అని ఇరవైఏళ్లు చెప్పాడు. వాడు ఏమి చేయలేదు. అప్పుడు నేను ఇదే నీటి సమస్యను ప్రజలకు చెప్పి మణియ్య మీద పోటీచేసి గెలిచాను. నేను ఎన్నిసార్లు బావులు తవ్వాలనుకున్నా వాడు సాగనీయలేదు. నేను నీలా చదువుకోలేదు. నాకు తెలియక ఏదో చోట తవ్వకాలుచేస్తే రాయిపడిపోయి పనికి అడ్డం అయ్యేది. ఇలా నాపదవి కాలంలో రెండుసార్లు తవ్వి విఫలం అయ్యాను. నీవు అదే నీటి సమస్య నినాదంతో నామీద గెలిచావు.నువ్వు పక్కాగా చేశావు. కానీ, దేవుడ్ని నమ్మని ప్రజలు దయ్యాన్ని నమ్మి తీరుతారు. తొలిరోజు తవ్విన వెంటనే గేదె పడిచావడం, అలాగే కాకుల్ని చంపి పడేయడం అవన్నీ అర్థరాత్రివేళ మణియ్య మనుష్యుల చేసిన నిర్వాకం. ఈబావుల్లో ఏదో చీడపీడలున్నాయని అందరూ నమ్మారు. అందుకే ఆబావికి ఎవరూ రారు." గుక్కతిప్పుకుండా చెప్పాడు.

"మరి భూతవైద్యులు వల్లకాటికి వెళ్లేతోవలో బావి తవ్వించమన్నారు వారివెనుక మణియ్య ఉన్నాడా?"

"ఇక్కడి జనాలకు నీళ్లు అందకూడదు. గుక్కెడు నీళ్లు ఇవ్వక మణియ్య ఓడాడు. ఆగుక్కెడు నీళ్లకై ఆశపడిన గ్రామీణులకు అవి అందకూడదనే ఇదంతా చేస్తున్నాడు. ఈసారి ఎన్నికలలో తాను ప్రకటించిన ఒకబావిని ముందే తవ్వి సునాయాశంగా గెలుచుకుం దామని వాడి ఆలోచన" భూషయ్య మొత్తం వివరించాడు.

రాంబాబుకు తల గిర్రున తిరిగిపోయింది.

కొత్త పుస్తకాలు

చదివించే కథలు

కథల ప్రాథమిక లక్షణం చదివించగల్గడం... అది రచయిత ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. వడలి రాధాకృష్ణ చేయి తిరిగిన రచయిత. 152 పేజీల్లో మొత్తం 18 కథలున్నాయి. అన్ని కథల్లో రచయిత చేయి తిరిగిన తత్వం కన్పించదు. ఏదో సరదాగా పేజీలు తిరగేసే అలవాటున్న సుమారు పాఠకుడు కూడా హాయిగా ఆస్వాదించ గలిగినప్పుడే రచన కృతకృత్యమైనట్టు. ఆసాంతం చదివించేలా చేయగలిగిన కథలు కొన్ని... తొలి పొద్దు కథ లోని చైనా దేశపు బియ్యం పొడవూ.. రొయ్యల చెరువు ముచ్చట్లు, గోస్తినీ నది బల్లకట్టు ముచ్చట్లు ఒక భిన్నకోణంలో రచయిత కలం తడాఖా చూయిస్తాయి. 'మరో ఉప్పెన -అప్పగింతలు' స్త్రీల మనోభావాలకు అద్దం పడతాయి. కొన్ని చోట్ల మెలో డ్రామా కథను చప్పగా చేసి పారేస్తుంది. అసలు రచయిత ఏం చెప్పదలచుకున్నాడు? అనే ప్రశ్న కథను కాస్తా డిలైట్‌ఫుల్ కాకుండా డైల్యూటెడ్ చేస్తుంది. కథలో వాడి వేడి శక్తీ, ప్రభావం నేర్పూ అవసరం... అయితే పుస్తకంలోని 18 కథల్లో ఉండి తీరాలని భావించడం కాస్త 'అతి' అన్పించినా రచయిత చేయి తిరిగిన కలం హుందాగా సాగిపోవడం కొసమెరుపు... మొత్తం మీద



వడలి రాధకృష్ణగారి విశ్లేషణాత్మక దృష్టిని కలం బలంగా మన ముందు ఉంచుతుంది. అది ప్రపంచీకరణ కావచ్చు... పచ్చిక బయళ్ళ ప్రశాంత వాతావరణం కావచ్చు... లేదా మానవ హృదయాంతరంగం ఘోష కావచ్చు... కథలు చదివిస్తాయి... మనం చదివి ఆనందించాలి.. అక్కడక్కడా ఆలోచించాలి కూడా!

మనసు మూలాల్లోకి...
రచన : వడలి రాధాకృష్ణ
వెల : రూ. 80/- ,
పేజీ: 152,
ప్రతులకు : విశాలాంధ్ర /నవోదయా
అన్ని బ్రాంచీలు
గోనెల్ల శేష వరలక్ష్మి -చీరాల / పొన్నూరు
వెంకటశ్రీనివాసులు- ఒంగోలు.

- డా॥ జె.పి వైద్య

అవగాహన ప్రదాయిని

విజ్ఞాన ప్రదాయినిగా, వినోద దర్శినిగా, సమాచార స్రవంతిగా వెలుగొందుతున్న ఇంటర్నెట్ నేరాల అడ్డాగా కూడా మారుతోంది నేడు. కొందరు ఇంటర్నెట్ సంభాషణల ద్వారా, ఛాటింగ్ ద్వారా పరిచయాలు పెంచుకుని సైబర్ నేరాలకు, మోసాలకు ఎలా పాల్పడతారో, దానివల్ల ఎలాంటి ప్రమాదం పొంచివుందో, యువతరం ఎలా నష్టపోయే అవకాశముందో, ఎలా అలర్టవ్వాలో 'ఆన్‌లైన్ లవ్' పుస్తకంలో చక్కగా వివరించారు రచయిత. సైబర్ నేరానికి పాల్పడుతున్న ఒక వ్యక్తిని పట్టుకునేందుకు సైబర్‌క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లో ఉన్నత స్థాయి అధికారులైన ఒక ఇన్‌స్పెక్టర్, ఒక సైకాలజిస్టు ప్లాన్ చేస్తారు. కానీ అందుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలూ ఉండవు. దానికోసం ఏదో ఒకటి చేయాలని సీరియస్‌గా ఆలోచిస్తారు. జయంత్ అనే సైబర్‌టెక్ ఇంజనీర్ సాయంతో నేరస్తుణ్ని పట్టుకుంటారు. పుస్తకంలోని 'ఆన్‌లైన్ లవ్' కథ సారాంశమిది. ఆన్‌లైన్ ద్వారా ప్రేమ పేరుతో, స్నేహం పేరుతో యువతను మభ్యపెడుతున్న నేరస్తుల గురించి ఆలోచించిన తీరునూ, యువత, తల్లిదండ్రులు, సమాజంలోని లోపాలనూ, బలహీనతలనూ, ఇంటర్నెట్ ద్వారా పొంచివున్న ముప్పునూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలనూ చక్కని శైలిలో చెప్పగలిగారు రచయిత. 'ఆన్‌లైన్ లవ్' కథల పుస్తకంలో మొత్తం 15 కథలున్నాయి. ప్రతికథలోనూ యువతకు సంబంధించిన చక్కని సందేశముంది. సమాజంలోని చెడు వ్యసనాలకూ, భ్రమలకూ యువత ఎలా బలవుతుందో, అందుకు ప్రోత్సహించే పరిస్థితులేంటో, ఎలా జాగ్రత్తపడవచ్చో వివరించారు. స్పందింపజేసేవిధంగానూ, ఆసక్తిదాయకంగా మలచడంలోనూ రచయితది అందెవేసిన చేయి. సరళమైన భాషలో, చక్కని పదజాలంతో, మనస్సుకు హత్తుకునే విధంగా చెప్పగలిగే శైలి బాగుంది. అక్కడక్కడా సన్నివేశాన్నీ, దృశ్యాన్నీ, ప్రకృతినీ వర్ణించిన తీరూ బాగుంది. కొన్ని సందర్భాల్లో వాడిన వర్ణనాత్మక వాక్యాలు కాస్త గ్రాంథికంగా ఉండటం వల్ల ఇప్పటి యువతకు వెంటనే అర్థం కాకపోయినా హృదయాన్ని హత్తుకుంటాయి. ఉదాహరణకు "మృదు సమీర కంపిత మనోజ్ఞ కుంతల తమాల పల్లవము ఆమె వదనము" " కిసలయాకుల కోకల కాకలీ కలకలనాదం ఆమె స్వరం" అన్న ప్రకృతి సమ్మిళిత పదజాలాలతో, ఉపమానాలతో పాఠకహృదయంలో మధురానుభూతిని నింపారు రచయిత సత్యనారాయణగారు. ఇందులోని "ఆన్‌లైన్ లవ్", "స్వతంత్రమా? ఎటు నీ పయనం?", "విజన్", "ప్రణయ వసంతం" కథలు చక్కని సందేశంతో, చక్కని శైలితో చదివిస్తాయి. ఇందులోని ప్రతికథా విజ్ఞాన దాయకంగానూ, ఆకట్టుకునేదిగానూ, స్పందింపజేసేదిగానూ, సందేశాన్నిచ్చేదిగానూ ఉంటుంది. అవగాహన ప్రదాయినిగానూ. యువతకో మేల్కొలుపుగానూ ఎంతో ఉపయోగపడుతుందీ 'ఆన్‌లైన్‌లవ్'. యువత తప్పక చదవాల్సిన పుస్తకమిది.

- జావేద్





బుజ్జి కంగారూ

వావ్! చూశారుగా.... కంగారూ పిల్ల ఎంత చిన్నగా వుందో! అవునూ మీరు ఎప్పుడైనా ఇంత చిన్న పిల్లలను చూశారా! ఖచ్చితంగా చూసి వుండరు. అందుకే మీకు ఇవాళ వాటి దర్శనభాగ్యం కలిగిస్తున్నాం. అన్నట్టు...కంగారూ పిల్లలు పూర్తిగా ఎదగకముందే పుట్టేస్తాయి. సరిగ్గా అర అంగుళం పొడవు, గ్రాము బరువు వుంటాయంతే (తమాషా ఏంటంటే ఇవి పెద్దగా అయ్యాక మనిషి ఎత్తు ఎదుగుతాయి). వీటికి ముందు కాళ్లు మాత్రమే కొద్దిగా వృద్ధి చెంది వుంటాయి. వీటి సాయంతోనే ఇవి తల్లి కంగారూ సంచిలో వున్న స్తనాలను చేరుకుని పాలు తాగుతాయి. ఆ దృశ్యాలే ఇవి. చాలా అరుదైనవి కదూ!

చూడ్డానికి మందు సీసాల్లా వున్నాయి. ఆశగా అందుకోబోతే అందులో పాములు, తేళ్లు కనిపిస్తున్నాయి. ఏంటీ విచిత్రం?! అనుకోవచ్చు. మనకు విచిత్రమేమోగానీ వియత్నాంలో ఇది సర్వసాధారణం. మాంచి విషపూరితమైన పాములను బియ్యంతో చేసిన మందు సీసాల్లో కొన్ని నెలలపాటు నిల్వ వుంచుతారు. ఆ తర్వాతే కొద్ది కొద్దిగా లాగించేస్తారు.

పాము మందు





అనాకారి

అది మాంచి వేసవి కాలం. ఎండకు గోధుమ పొలాలు నిండుగా బంగారంలా మెరిసిపోతున్నాయి. వాటి పక్కగా ఓ నది ప్రవహిస్తోంది. ఆ నది ఒడ్డున ఒక బాతు గూడు వుంది. అందులోని గుడ్లు ఎండకు వెండి ముద్దల్లా మెరిసిపోతున్నాయి. బాతు వాటి వంక చూసుకొని సంతృప్తిగా నిట్టూర్చింది. అందులో ఐదు గుడ్లు తెల్లగా వుంటే ఒకటి మాత్రం కొంచెం తేడాగా వుంది. పెద్దగా, బూడిద రంగులో వుంది. బాతుకు ఆ గుడ్డు గురించి ఎప్పుడూ సందేహమే. అది అలా ఎందుకుందో ఎంతకీ తట్టేదికాదు. ఆ అనుమానంతోనే గుడ్ల మీద కూర్చుని పొదిగింది. కొద్ది రోజులకు పిల్లలు బయటికొచ్చాయి. కానీ బూడిద రంగు గుడ్డు లోంచి మాత్రం పిల్ల బయటకు రాలేదు. దిగులుగా అలా పొదుగుతూనే వుంది బాతు. మూడో రోజున పిల్ల బయటికొచ్చింది. అది మిగతావాటిలా అందంగా లేదు. తేడాగా వుంది. మిగతావాటికంటే పెద్దగా అనాకారిలా వుంది.

మరునటి రోజు తన పిల్లలను తీసుకొని నది దగ్గరకు వెళ్లింది బాతు. బాతుపిల్లలన్నీ నీళ్లల్లోకి దూకి తెడ్లలాంటి తమ పాదాలతో చక్కగా ఈదాయి. అనాకారి బాతుపిల్ల కూడా ఎలాగో ఈదాననిపించింది. ఇదంతా చూసుకొని బాతు తెగ మురిసిపోయింది. మరుసటి రోజు తన పిల్లలను ఇరుగుపొరుగు వారికి పరిచయం చేయడానికి తీసుకెళ్లింది. అక్కడ అన్నిట్లోకీ ముసలిబాతు ఎండకు కూర్చుని సేదతీరుతోంది. బాతు తన పిల్లలను దాని దగ్గరకు తీసుకెళ్లి

"ఈమె మనందరికీ పెద్ద దిక్కు. వంగి కాళ్లకు నమస్కరించండి" అంది తన పిల్లలను. వరుసగా బాతుపిల్లలన్నీ వెళ్లి దీవెనలందుకున్నాయి. ముసలిబాతు మాత్రం అనాకారి బాతుపిల్ల దగ్గరకొచ్చేసరికి ముక్కు మూడు సార్లు తిప్పి

"ఇది ఇలా వుందేంటి? మిగతావాటిలో ఇది తప్పపుట్టినట్టుందే" అంది.

పాపం ఆ మాటలకు బాతుపిల్ల తెగ బాధపడింది. ఇంక అక్కడ అందరూ ఇలాగే మాట్లాడారు. ఆ మాటలు దాన్ని ఎంతగానో బాధించాయి. ఎందుకో ఇంక అక్కడ వాటితో కలిసి వుండాలనిపించలేదు. ఆరోజు రాత్రి అంతా నిద్రపోతుండగా... మెల్లగా బయలుదేరింది. ఎక్కడికనేది దానికే తెలీదు. అలా వెళ్లసాగింది. పొలాలు, చెట్లు అన్నీ దాటుకుంటూ ముందుకు నడుస్తోంది. మార్గమధ్యలో ఒక కుక్క కనిపించింది. దానికి పెద్ద నాలుక వుంది. బాతుపిల్లను చూచి అది నాలుకను బయటపెట్టి గుర్రుమంది. దాన్ని చూచి భయపడి ఒళ్లంతా చల్లగా అయిపోయింది బాతుపిల్లకు. అలా నేలమీద కూర్చుండిపోయింది. కుక్క ఏ మూడ్‌లో వుందో ఏమో దాన్ని ఒకసారి వాసన చూసి అలా వెళ్లిపోయింది.

"అంటే నేను కుక్క తినడానికి కూడా పనికిరానా! అంత అంద విహీనంగా వున్నానా?!' అనుకుని తెగ బాధపడిపోయింది.

తర్వాత అలా ముందుకు వెళుతుంటే చీకటి పడింది. పైగా కాళ్లు కూడా నొప్పి పుట్టడంతో కనిపించిన ఒక ఇంట్లో దూరింది. లోపల కనిపించిన కుర్చీ కింద కూర్చుంది. దాంతో ఎవ్వరూ దాన్ని చూడలేదు. దాని గురించి పట్టించుకోలేదు. ప్రశాంతంగా అలా వుండిపోయిది. చాలాసేపటి తర్వాత దానికి ఒక విషయం అర్థమైంది. ఆ ఇంట్లో ఒక బొమ్మ, కోడిపెట్ట, పిల్లి వుంటాయి. తెల్లారాక వాటితో స్నేహం కుదిరింది. 'నువ్వు గుడ్లు పొదుగుతావా? నీకు కోపం వచ్చినప్పుడు ఈకలు పైకి లేస్తాయా?' వంటి కొన్ని ప్రశ్నలు సంధించాయవి. వాటితో కలిసి తింటూ మూడువారాల పాటు అక్కడే వుండిపోయింది. తర్వాత అక్కడా వుండబుద్ధికాలేదు. మళ్లీ ప్రయాణం కొనసాగించింది.

చలికాలం వచ్చేసింది. గడ్డకట్టే మంచు మూలంగా నదుల్లో నీళ్లన్నీ గడ్డకట్టసాగాయి. ఓసారి అలా మంచులో కూరుకుపోయిన బాతుపిల్లను ఓ రైతు చూసి రక్షించి ఇంటికి తీసుకెళ్లాడు. అతని పిల్లలు దానితో ఆడుకున్నారు. బాతుపిల్ల అనాకారని గేలి చేశారు. దాంతో అక్కడా ఇమడలేక మళ్లీ బయలుదేరింది. ఆ చలికాలం అంతా అలా గడిచిపోయింది. తర్వాత తనలో బోలెడన్ని మార్పులు రావడం గమనించింది. శరీరం పెద్దగా అయ్యింది. రెక్కలు కూడా బాగా పెరిగాయి. ఇప్పుడు ఎంచక్కా ఎగరగలుగుతోంది కూడా.

ఇంతలో నదిలో కొన్ని పక్షులు గుంపుగా వెళ్లసాగాయి. అవి చాలా అందంగా వున్నాయి. ఎందుకో వాటి వెనకే వెళ్లాలనిపించి బయలుదేరింది. కానీ మనసులోని దిగులు మాత్రం పోలేదు. అలాగే వుంది. 'నేను అనాకారిని. ఎవ్వరూ నన్ను ఇష్టపడరు. బూడిద రంగులో అసహ్యంగా వుంటాను" అనుకుంటూ నీళ్లలోకి చూసింది అనాలోచితంగా. దాని బూడిదరంగు ఈకలు తెల్లగా అందంగా మారిపోయాయి. అసలు రూపే మారిపోయింది. మెడ తెల్లగా పొడవుగా మారింది. ఇప్పుడు ఎంతో అందంగా వుంది. ఇప్పుడు తను కూడా తన ముందరి పక్షుల్లాగా అందంగా వున్నందుకు చాలా సంతోషించింది. అక్కడ వున్న స్కూలు పిల్లలు కూడా ఇదే అన్నారు.

"హేయ్! ఈ హంసలన్నిట్లోకి చివరిది బోలెడంత అందంగా వుంది. తెల్లగా చాలా ముద్దుగా వుంది" అంటూ చప్పట్లు చరిచారు.

అంటే తను అనాకారి బాతుపిల్ల కాదన్నమాట. తను హంసనన్నమాట అనుకుంది. అప్పటి వరకు పడిన బాధంతా ఒక్కసారి తీసేసినట్టు పోయింది దానికి. సంతోషంగా ముందుకు నడిచింది హంస.

నవ్విన నాపచేనే పండుతుందని పెద్దలు అందుకే అన్నారేమో!

\- చూటీ